# సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం
# వ్యక్తి సామాజిక సామరస్య సూత్రాలు

స్వయంనాశనం అనే బెదిరింపు మానవజాతికి పరిణమిస్తున్న సంకటం. ఫలితంగా, వైషమ్యాలు పెరుగుతున్నాయి. పెద్దఎత్తున వినాశనం కలిగించే మారణాయుధాల ఉత్పత్తి పెరుగుతోంది. దీనివల్ల అణుయుద్ధం, గ్రహశీతలం లేదా ఖగోళ ఉష్ణత పెరుగుతున్నాయి. దిగువ సూచించిన **ఎనిమిది సామరస్య సూత్రాలను** పాటించడం వల్ల ఈ విపరీతాలనుంచి, సామాజిక రుగ్మతలనుంచి మానవాళిని ఐక్యంగా, సురక్షితంగా వెలికి తీయవచ్చు. బెదిరింపులను తొలగించేందుకు ఈ విధంగా చేతనాత్మక యత్నం చేయవచ్చు. వ్యక్తుల వ్యక్తి సామరస్యానికి, సమాజాలమధ్య సామాజిక సామరస్యానికి వ్యూహాలుగా సూచించడం జరిగింది.

## 1. తెలుసుకోవడం :

సామరస్యానికి నాలుగు మౌలిక నిబంధనలు : ప్రజలు, వారి భిన్నత్వం (వ్యక్తిగత, సామాజిక), ఐక్యత, అంగీకారం. అంగీకారం ఎప్పుడూ పారస్పరికంగా ఉండాలి. అంగీకారం అనేది సాంస్కృతికం నుంచీ ఆలోచనాత్మక సమానం దాకా కనిష్ఠంగా సాగుతుంది. అంగీకారానికి ఆదర్శం గరిష్ఠం. సహనం నుంచి అంగీకారానికి మారే దశలో మన్నన, అవగాహన, సంభాషణ, రాజీ మొదలైనవి అవసరమవుతాయి.

## 2. అర్థం చేసుకోవడం :

సహనం లేకపోవడం వల్ల వైషమ్యం, శత్రుత్వం పెరుగుతాయి. సామరస్య అవకాశాలు సన్నగిల్లుతాయి. ఉమ్మడి అంగీకారం లేకుండా ప్రజలు భిన్నత్వంతో చెదరిపోయి వైమనస్యం పెంచుకొని, గందరగోళస్థితిలో, అసమతౌల్యంలో ఉండిపోతారు.

## 3. గ్రాహ్యత :

సామరస్యానికి మూలంగా గ్రాహ్యత వినియోగ పడుతుంది. సమతూక ప్రమాణ కొలమానంగా ఉండి మానవస్ఫూర్తిని, సంపద, శక్తి, ఇతర వనరులను పరిమితుల్లో ఉండేలా చేస్తుంది. విపరీతమైన కోరికలతో సామరస్యం సమసించక పోయినా, వైరుధ్యాలను అది మినహాయించలేదు. వైరుధ్యాల మధ్య అంగీకారం పోరాటాన్ని సామరస్యదిశగా పరివర్తింపచేస్తుంది.

### 4. తెలుసుకోవడం :

నిర్దిష్టసముదాయాలు నిర్దిష్టకాల స్థానాల్లో ప్రజాస్వామ్య మార్గంలో ప్రమాణ విధానాలను నిర్ధారించారని తెలుసుకోండి. సామరస్య సమాజానికి ప్రమాణ ప్రయత్నంగా పునర్నిర్వచనం, పునఃస్థాపన చేయడం అనేది నిరంతర లక్ష్యం.

### 5. గుర్తింపు :

సామరస్యానికి ప్రమాణ విధానంగా అంగీకారం చేతనత్వ, పారస్పరిక స్వీకరణ అని గుర్తించండి. సిరి సంపదలు, పలుకుబడి మొదలైన అంశాలపై స్వయం - నిబద్ధతలు ఈ ప్రమాణానికి ఎంతైనా అవసరం.

### 6. మన్నింపు :

అంగీకారం సామాజిక సామరస్యానికి కీలక దోహదాంశంగా పరిగణించండి. దాని ద్వారా వైరుధ్యాలు తొలగిపోయి. యుద్ధ హేతుబద్ధత నిర్మూలమవుతుంది. వినాశరహిత శాంతి స్థాపన జరగాలంటే అంగీకార సంస్కృతిని బాహ్యదశ నుంచే ఏర్పరచాలి. ఇందుకు విద్య ఒక మాధ్యమంగా తోడ్పడుతుంది. దాని ద్వారా ప్రేమ, శాంతి, సామరస్య విలువలు పెంపొందడానికి దోహదపడతాయి.

### 7. విశ్వాసం :

అంగీకారానికి సామరస్య శాంతి సంస్కృతి, భాతృత్వప్రేమ, దృఢత్వం, సహకారం, స్వేచ్ఛ, అందరి సమాన మన్ననను గుర్తించడం, మానవహక్కులు, ప్రకృతి సంరక్షణకు బాధ్యతతో పాటుపడటం, ప్రజలపట్ల పారస్పరిక సంరక్షణ, అందరికి మంచి చేయాలన్న భావన అవసరమని విశ్వసించండి. పాత శతృత్వాన్ని మరిచి, పాత అవమానాలను క్షమించేయడం అంగీకారానికి అవసరమయిన గుణాలు.

### 8. సాధన :

చేతనత్వ అంగీకారాన్ని సాధించండి. సామరస్య విలువలను జీవనమార్గంగా ఎంచుకొని నిబద్ధులై ఉండండి. ఆలోచన, భావనలు, సంభాషణలు, సామాజిక ప్రవర్తన ఈ స్వర్ణనియమావళి ఆధారంగా మల్చుకోండి. "మీరు ఇతరులకు చేయదలచింది మీకు వారు చేయదలచిన రీతిలో చేయండి. అలాగే మీరు ఇతరులకు చేయదగని రీతిలో ఇతరులు మీకు చేయని రీతిలో చేయవద్దు"

ఈ ఎనిమిది సూత్రాలు సామరస్య ప్రాథమిక హక్కుల పత్రానికి మౌలికంగా నిలుస్తాయి. కాని సామరస్యానికి విశిష్ట అష్టాంగ మార్గాలు. బౌద్ధంలో తెలిపిన "అష్టాంగ మార్గాన్ని" అనుసరించి ఏర్పడినవి కావు.

# I. సామాజిక సామరస్యానికి చారిత్రక మలుపు

1. గత అర్థ శతాబ్దిలో శాంతి ప్రయత్నాలు ప్రపంచ వ్యాప్తంగా ఊహించని రీతిలో ప్రముఖంగా ముమ్మర మయ్యాయి. ప్రపంచం నలుమూలలా సముదాయాల సామాజిక చేతనత్వం అహింస పట్ల అంగీకారం సాధించే దిశగా సాగి మానవ సంస్కృతిని సుదీర్ఘ యుద్ధ వాతావరణం నుంచి మరల్చి సుస్థిర శాంతి సంస్కృతి వైపుకే కాక హింస నుంచి సామరస్యానికి మారుస్తోంది. ఈ ఆకాంక్షను గుర్తించి ప్రపంచ జనాభాలో నాలుగో వంతున్న చైనా రిపబ్లిక్ అక్టోబర్ 2006 లో ప్రొలిటేరియట్ నియంతృత్వాన్నుంచి 'సామాజిక సామరస్య సమాజ నిర్మితి' చేయాలని కంకణంకట్టుకొంది. (నృవర్గ, వర్గ, ఆర్థిక, మత, ఆశయపర) వైరుధ్యాలను, శత్రుత్వాన్ని వదిలి మానవత సామరస్యం, అంగీకారంవైపు పరుగులిడుతోంది. చైనా ఈ విధంగా $180^0$ వంపు తిరగడం యాదృచ్ఛికం కాదు. చైనా సంస్కృతి సంప్రదాయాల్లో ఇమిడి ఉన్న కన్ఫ్యూషియనిజం, బౌద్ధం విలువలే ఇందుకు కారణం. దురదృష్టవశాత్తూ చైనాలో ఉండే ప్రభుత్వ స్వరూపం వల్ల ఆచరణాత్మకంగానూ, తాత్త్విక భావవ్యక్తీకరణలో అస్పష్టత చోటు చేసుకొంది. ఇది సామాజిక సామరస్యానికి కొంత ఆటంకమే. అదే సమయంలో సామరస్య విలువ స్థానిక నాగరికతలకు కొత్తేంకాదు. కాబట్టి చాలా సార్లు చైనాను ఉదాహరణగా స్వీకరిస్తాయి. ఎన్నో దేశాలు వారి సంపదలో ఎక్కువ భాగాన్ని వారి ఆశయ సాధనకోసం ఆయుధాలకు ఖర్చు చేస్తున్నాయి. ఆ విధంగా సామాజిక సామరస్యానికి ఎంతో దూరంగా ఉండి పోతున్నాయి. సామాజిక సామరస్యం వైపు దృష్టి మల్లడం అంటే సామాజికంగా మంచి చేయడం, ఎన్నో విధాలుగా మంచికి అర్థాలు చెప్పడం. ఇందుకు సుదీర్ఘ చర్చలు, ఫలితాలకోసం ఊహలు పరిణామాలు విశ్వజనీన దృక్పథం ఎంతైనా అవసరమవుతాయి.

2. చైనా దేశం సామరస్య సమాజ నిర్మాణానికి మొగ్గుచూపడం అనేది మానవత్వం దిశగా వేసిన మహత్తరమైన ముందడుగై ప్రాపంచికంగా మలుపు తిప్పి, సామాజిక సామరస్యానికి, ఒక నూతన శాంతి సంస్కృతికి 21 శతాబ్దంలో మార్గం వేసింది. చైనా ఏర్పరిచిన అవకాశంతో ప్రపంచాన్ని

కమ్ముకున్న యుద్ధ మేఘాలు, హింసా వాతావరణం తొలగి ప్రాపంచిక సామరస్య సుహృద్భావ వాతావరణం ఏర్పడింది. ఈ కొత్తమారువేషం (టెర్రా ఇన్‌కొగ్నిటేయిస్) క్రమేపీ కొత్త ప్రాపంచిక సముదాయాన్ని, సామరస్య సముదాయాన్ని ఆవరించింది. అయితే ఈ లక్షణం అంతర్నిగూఢంగా నాగరికతలో, ఎన్నో సంస్కృతుల్లో నిబిడంగా (విలియం షేక్స్పియర్ పేర్కొన్నట్టుగా ఆధునిక 'చరిత్ర గుర్తు'గా) ఉంది. వారి భిన్నత్వం విశిష్ట మార్గాల్లో ఈ ప్రాపంచిక పరివర్తనకు కొత్త సామరస్య ప్రాపంచిక సముదాయానికి తోడ్పడుతోంది. ఈ సముదాయం ఇంకా ప్రజల అంతశ్చేతనకు తెలియరాలేదు మరియు శాస్త్రీయ పరిశోధనకు అంతుచిక్కలేదు. ఏమయినా ఈ సముదాయం / తెగ ప్రాపంచిక సామరస్య సంస్కృతి వైపుకు సాగుతుంటే కొత్త సామరస్య నాయకులను సృజించి వారి కృషిని కొనసాగించి పాటుపడే విజ్ఞానాన్ని అందిస్తుంది. అదే సమయంలో బిలియన్ల కొద్దీ ఉన్నజనం ఈ సామరస్య దృక్కోణం అలవరచుకొనేందుకు సిద్ధంగా లేరు. ఇష్టపడటం లేదు లేదా పాల్గొనే సామర్థ్యాన్ని కనబరచడం లేదు. యువత, భవిష్యత్తరాల లక్ష్యమే ప్రాపంచిక సామరస్య భావన అన్నది వారి విధిగా గుర్తించడం లేదు.

3. ప్రాపంచిక మలుపు ఆరంభానికి సముచిత తాత్త్విక, సామాజిక అవగాహన అవసరం. ఈ మొదటియత్నం సామరస్య ప్రాథమిక హక్కుల పత్రంలో మొదలవుతోంది. 1215 లో ఇంగ్లీషు సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం (మాగ్నా కార్టా) చారిత్రక మలుపుగా పౌరుల వ్యక్తిగత బానిసత్వం నుంచి స్వేచ్ఛ దిశగా ఆరంభమయిందో అదే విధంగా సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం ద్వారా చారిత్రక సంధి కాలంగా భిన్న దేశాల మధ్య దీర్ఘకాల శత్రుత్వం నుంచి, యుద్ధం నుంచి మారి సామరస్య వాతావరణంలోకి మారడానికి ప్రేరేపిస్తుంది. సమాచారం, ఉత్పత్తి, భావప్రసారం, వ్యాపారం పంచుకొని, ప్రాపంచిక ఆత్మ వినాశనం తప్పించే పరిస్థితులను అధికంచేస్తోంది. చరిత్ర మరుగున ఉన్న ప్రాపంచిక సామరస్య దృష్టిని వైమనస్య దేశాలన్ని తిప్పికొట్టడం చైనాలో 21 వ శతాబ్దం ఆరంభంలో రాజకీయ దృగ్విషయంగా బయటపడింది. "సామాజిక సామరస్యం గల సమాజం", సంధి కాలం అనేవి సామాజిక శాస్త్రాలకు, తత్త్వశాస్త్రానికి అధ్యయనాంశాలు లేదా ప్రశ్నలుగా నిలుస్తున్నాయి.

4. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం స్ఫియర్ సామరస్య సూత్రం ఆధారంగా రూపొందించ బడింది. సంధిని అర్థం చేసుకొంటూ కొత్త ప్రాపంచిక వాస్తవ తప్పనిసరి స్థితిని వివరిస్తుంది. సామాజిక స్తరాల, స్థిర వర్గాల సహజ ఫలితమే సామాజిక సామరస్య మని ఈ సూత్రం గుర్తిస్తుంది.

చతుర్ముఖ సమాజ శాస్త్రం అనేది ఆధునిక సామాజిక తత్త్వం. సామరస్య సిద్ధాంతం ఈ సూత్రం మీదే ఆధారపడింది. ఈ చతుర్ముఖ సమాజ శాస్త్ర భావనను లియోసెమాష్కో 30 ఏళ్ళ క్రితం రూపొందించి "చతుర్ముఖ సమాజ శాస్త్రం; సవాళ్లకు ప్రతి స్పందన" అన్న తన గ్రంథం (2002) రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఉన్న పాలిటెక్నిక్ విశ్వ విద్యాలయ ప్రచురణకు ప్రతిపాదించారు. పాలిటెక్నిక్ యూనివర్సిటీ, సెయింట్ పీటర్స్‌బర్గ్, రష్యా, 2002 (http://www.peacefromharmony.org/?cat=en_c&key=145). చతుర్ముఖ సమాజ శాస్త్రంలో సామాజిక స్తరాల పాశ్చాత్య నిర్మాణ ప్రమేయమైన ఆలోచనలు సామరస్య ప్రాచ్య విలువల ఆలోచనలూ సమ్మేళనం అయి ఉన్నాయి. ప్రాపంచిక సమాచార సమాజ సామరస్య సామర్థ్యం వివరించే చతుర్ముఖ సిద్ధాంత ప్రాతిపదికను నిర్మాణాత్మకంగా చతుర్ముఖ సమాజ శాస్త్రం వివరిస్తుంది. "సమస్యలను సృజన పొందిన స్థాయి ఆలోచనలతో పరిష్కరించలేము" అని పూర్వం ఐన్‌స్టీన్ వివరించాడు. ఆ విధంగానే పారిశ్రామిక నాగరికత ఎదుర్కొనే సమస్యలను సంప్రదాయ నాగరికత 'అన్నింటికీ ఒకే మందు'లా పరిష్కరించలేదు. దీని స్థానే సహకార, సామరస్య రీతిలో ఆలోచనలు చతుర్ముఖ సమాజ శాస్త్రం నిర్వచించినట్లుగా సాగాలి. దీనిలో స్తర వర్గాలు పరిపూరకంగా వర్తిస్తూ పరస్పర పునరుత్పత్తికి దోహదం చేస్తాయి. సామాజిక సిద్ధాంత సంధి భావన పారిశ్రామిక సమాజంలో ఉండే పోటీ అంశాల తప్పనిసరి వైరుధ్యాల తత్త్వంనుంచి సమాచార సమాజ సామరస్యం అంశాల తత్త్వం వైపుకు సాగే ఆలోచనలో తలెత్తింది. ఈ ఆలోచన/సిద్ధాంతంవైరుధ్యాలను/ పోరాటాలను తిరస్కరించదు. వాటిని అహింసకు మరల్చి పరస్పర ప్రయోజనకర ఆచరణలుగా సామరస్య సహకారంగా మారుస్తుందని ఈ శాస్త్రంలో విశ్లేషించబడింది.

5. అంతర్జాతీయ రంగంలో స్నేహితులకు, సహచరులకు ఈ రకమైన భావన ఆచరణాత్మకంగా తెలియదు కాబట్టి చతుర్ముఖ సమాజ శాస్త్ర భావనలను ఇక్కడ సవివరంగా అందించాలి. ఈ పత్రంలో వాటి సుదీర్ఘ వివరణ, ఆ భావనకు ఉండే సామాజిక ప్రాముఖ్యం, రాజకీయ పరమైన అర్థం, వివరణాత్మక సామర్థ్యం, అన్నింటినీ మించి వాటికి ఉండే సాంస్కృతిక విలువలను తెలియజేస్తాయి. మానవజాతికి కొత్త స్ఫూర్తినిచ్చే మార్గానికి సైద్ధాంతిక దృష్టి అవసరం. దాని ద్వారా సామాజిక సామరస్య కొత్త యుగం, శాంతి విలంబన ఉండే తరం ఏర్పడతాయి. ఆ దృష్టి అలవడేందుకు భావనలను సవివరంగా తెలుసుకోవాల్సి ఉంటుంది. అందుకని రాబోయే పుటల్లో రాజకీయ విజ్ఞప్తితో పాటు తాత్త్విక ప్రాతిపదికను వివరించడం జరిగింది. చతుర్ముఖ సమాజ శాస్త్ర ఆలోచనల ఆచరణాత్మక యత్నం వాటి అనువర్తన ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకోవడంతో ఆరంభమవుతుంది.

# II. ప్రపంచ నాగరికత పరివర్తన: పారిశ్రామిక సంకటస్థితి నుంచి సామరస్య సమాచార నాగరికతకు పరిణామం

6. వినియోగ దారిత్వం, లాభదాయకత్వం, పారమార్థిక చింతన శూన్యత, శత్రుత్వం, మానవత్వ ఆత్మ వినాశం మొ॥ బహుళ సంకటాలు, పారిశ్రామిక-సంకట నాగరికత అదృశ్య స్థితిలో తలెత్తాయి. ఈ సామాజిక రుగ్మతలన్నీ గత రెండు శతాబ్దాలుగా విస్తరించి వృద్ధిచెంది 20వ శతాబ్ది అంతానికి సంకట స్థితిని కల్పించాయి. దాని ద్వారా మానవత ఆత్మ వినాశానికి దారితీసింది (యుల్రిష్ బెక్ 1992 నాటి 'రిస్క్ సొసైటీ' చూడండి). వినియోగ దారిత్వం, పారమార్థిక చింతన శూన్యత, శత్రుత్వం ఉపాసన ప్రతీకలుగా, నైతిక విలువలు, సామాజిక ప్రాధాన్యంగా మారి నాగరికతను క్షీణింపచేసి అంతిమ దశకు తెచ్చాయి. మానవత వాటి స్థానే రావడం లేదా కోల్పోవడం అన్నది వైరుధ్య నాగరికతలో గోచరించి స్వయం నాశనానికి తోడ్పడింది. యువతను యువతే పద్ధతి ప్రకారం అంతంచేసింది. ఏప్రిల్ 2007లో వర్జీనియా విశ్వ విద్యాలయంలో 33 మంది విద్యార్థుల మృతిని దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చు.

7. ఈ నాగరికత అంతర్భాగాల్లో వివిధ పారిశ్రామిక సామ్రాజ్యాలున్నాయి. సామాజిక సామరస్యానికి ఇమడని ప్రాబల్య, ఆర్థిక, విఫణి, సైనిక, కార్పోరేట్, ఇతర అధికారిక రూపాలున్నాయి. ఈ సామ్రాజ్యాల్లో రాజకీయ, ఆర్థిక, సైనిక (ఆయుధ పోటీ), వలస, సామాజిక వైమనస్యాన్ని బలపరిచే ఇతర విపరీతాలు అయోమయావస్థకు దారితీసేదిగా పెరుగుదల అని యాంత్రికంగా సాగింది. పారిశ్రామిక సామ్రాజ్యాల పతనం, వినాశం 20వ శతాబ్దిలో యూరోప్, ఆసియా, ఆఫ్రికాలో జరిగింది. సామరస్య ప్రాపంచిక సముదాయం సాధ్య ప్రత్యామ్నాయ మయింది. ఈ వినాశ ప్రక్రియను టెరెన్స్ పాప్ (2007) జూలియన్ గో (2007) డేవిడ్ హార్వే (2003), ఇమోభియత్ వాలెర్‌సెయిన్ (2003), ఇంకా ఇతర రాజకీయ విశ్లేషకులు పరిశోధించారు. ప్రాపంచిక సామరస్య సృజనకు వైమనస్యం, విపరీతాల వల్ల ఏర్పడిన అస్తవ్యస్తత పారిశ్రామిక సామ్రాజ్యం సృజించిన ప్రధాన ఆటంకాలు. ప్రాచీన సామ్రాజ్యాల పతనం పారిశ్రామిక సామ్రాజ్యాల పతనానికి పర్యవసానమైంది. ప్రాపంచిక సముదాయం ఏర్పాటుతో సామాజిక సామరస్య కొత్త క్రమం ఏర్పడి సమాచార నాగరికతను పంచు కొంటుంది. ఈ సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం (మాగ్నా కార్టా) కొత్త ప్రాపంచిక క్రమానికి ఒక నమూనా అయి అనుకూల ప్రత్యామ్నాయంగా చర్చకు వస్తోంది. సామాజిక సామరస్య సహజ క్రమం మీద నిర్మితి అయిన ప్రపంచ శాంతి సంస్కృతి ప్రత్యామ్నాయంగా దోహదపడుతుంది.

8. సామాజిక స్తరాల నిర్మాణ స్థాయిలో అతి ప్రాథమికంగా సమతౌల్యం సాధించడానికి సచేతన స్ఫూర్తి మానవభిన్నత్వ అంగీకారం ఐక్యత సాధించే సామాజిక సామరస్యం. వ్యక్తి సామరస్యం ఐక్యతగా వ్యక్తుల స్తరాల అంగీకారంగా సచేతన స్ఫూర్తిగా వ్యక్తి స్తరాల్లో ఉపయోగిస్తుంది. సామరస్యానికి కీలకంగా, మూలంగా దోహదంగా రెండు సందర్భాల్లోనూ తగుమాత్ర విధానంగా అవసరమైన పరిమితిలో సమాజ, వ్యక్తుల స్తరాల్లో గోచరిస్తూంటుంది. 'స్తరాల, ప్రతికూలతల సమన్వయ సామరస్యమే ఐక్యత సూత్రం' అని గతి తార్కిక వాదాల మౌలిక సూత్రం. సంప్రదాయ ఐక్యత సూత్రం, ప్రతికూలతల సమన్వయ శూన్య ఉద్యమం కాలంచెల్లిన అపవాదం. సామరస్యంలో వైరుధ్యాలు తొలగిపోవు కాని ఐక్యత అంగీకారానికి, సమతౌల్య ఐక్యత, కొనసాగే అభివృద్ధి వినాశనం చేసే ఉగ్ర, సైనిక పర నిర్ణయాలు తొలగిపోతాయి. సామరస్యంలో సామాజిక విభేదాలున్నా వైమనస్యం కలిగించే వైపరీత్యాలను వాటి వైరుధ్యాలు దూరంచేస్తుంటాయి. సామరస్యాభివృద్ధితో స్తరాల సమతూకం ఏర్పడే విధానాలు వ్యవస్థీకృతం అవుతాయి. వాటి వైపరీత్యాలకు పరిమితులు ఏర్పడతాయి. వైమనస్యాభివృద్ధి వల్ల అపరిమిత వైపరీత్యాల ఉగ్రోద్యమాలు సంభవిస్తాయి. పెరిగిన విశ్రేణీకృత పారిశ్రామిక సంకట నాగరికతలో ఉండే సుదీర్ఘ సైనిక యత్నాల వల్ల ఏర్పడే స్వయం వినాశనం, శత్రుత్వం, పారమార్థిక చింతన శూన్యత, లాభదాయకత్వం, వినియోగ దారిత్వానికి అనుకూల ప్రత్యామ్నాయంగా వ్యక్తిగత, సామాజిక సామరస్యం ఉపకరిస్తుంది. సామాజిక సామరస్యం తార్కికం. సహజ పరిణామయుతం, మానవతా ప్రత్యామ్నాయం.

9. సామాజిక సామరస్యం విప్లవాత్మకం కాదు. రక్తపాతంతో కూడిన యుద్ధాలు, హింసా విప్లవాలు, 'కూ'లు (coup d'etats), ఉగ్రవాదుల దాడులు, ప్రాంతీయ దురాక్రమణలు సాధించలేవు. అసంగతాలు కూడా. ఇది కేవలం పరిణామాత్మకం. సామాజిక వైపరీత్యాలను, వైరుధ్యాలను క్రమ ప్రక్రియ ద్వారా తొలగించడం ద్వారా సాధించాలి. ప్రతి జాతి తనకనుగుణమైన మార్గాన్ని ఎన్నుకొని సాగి సామరస్య సమాజాన్ని సాధించి క్రమానుగతంగా ప్రపంచంలో భాగమై సామరస్యంతో కూడిన 21వ శతాబ్దపు సమాచార నాగరికతలో పాలుపంచుకోవాలి. ఉమ్మడిగా ఉన్న వాటిని ఆచరించాలి. పారిశ్రామిక నాగరికతలో ఉండే ఉగ్రతరాన్ని హింసకు పాల్పడకుండా, సామరస్య సమాచార నాగరికతకు విశ్వజనీన సమాచారంతో యువతరాన్ని కొనసాగించాలి.

10. సామరస్య విలువను ఈజిప్టు, భారతదేశం, మెక్సికో, ఆఫ్రికా, చైనా, గ్రీస్ ఇంకా ఇతర దేశాల ప్రాచీన నాగరికతలు చాటి చెప్పాయి. సామరస్యం మానవ భావనకు సంబంధించింది.

మానవజాతి చరిత్రలో ప్రతి శతాబ్దంలోనూ వీటి సాక్ష్యాలు లభిస్తాయి. అన్ని సంస్కృతులూ సామరస్యాన్ని అంగీకరించాయి. అయితే వ్యక్తీకరణ ధోరణులు వేరు. ఉదాహరణకు రష్యన్ సంప్రదాయ సంస్కృతిలో సామరస్య సమానార్థకం 'సోబొర్నోస్త్' (ఇంగ్లీషులో అనువదించలేని ఈ పదానికి 'సముదాయ భిన్నత్వాల మధ్య అంగీకారం' అని సమానార్థాన్ని వివరించవచ్చు). సామరస్యం బహు సంస్కృతికం, బహురూపకం. ప్రజలు, వర్గాలు, సమూహాలు, మతాలు, సంస్కృతులు మొ॥ అన్నీ/అందరూ సామరస్యాన్ని అంగీకరిస్తారు. అస్థవ్యస్థత నుంచి ప్రపంచంలో సామరస్యాన్ని దైవం సృష్టిస్తున్నాడని అన్ని మతాలు ఘోషిస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటాలియన్ శిల్పవేత్త మైకేల్ ఏంజిలో మాటలు 'అతనిలో అస్థవ్యస్థత సామరస్యంగా మారుతుంది' అన్నమాటలు గుర్తుంచుకోవాలి.

11. మూడు శతాబ్దాల క్రితమే జర్మన్ తత్త్వవేత్త గాట్‌ఫ్రెడ్ లైబ్నిజ్ 'ప్రపంచ దివ్య సూత్రం' (హార్మోనియా ప్రాసైబిలితా - పూర్వస్థితి సామరస్యం) ప్రతిపాదించాడు. అయినా ఈ నాటి దాకా సామరస్య విలువను విశ్వజనీనంగా ప్రపంచ ప్రాధాన్యంగా గుర్తించలేదు. ప్రస్తుతం పారిశ్రామిక నాగరికతల వైరుధ్య పరివీక్షణల స్థానే వృద్ధి చెంది ప్రాపంచిక చట్రంలో సమాచార నాగరికతగా మారింది. మానవత చరిత్ర సామాజిక సామరస్య లక్ష్యం దిశగా సాగుతోంది. సామాజిక సామరస్య సృజనకు అవసరమైన స్థితులు సమాచార నాగరికతలో ఇమిడి ఉన్నాయి. చైనా దేశం దీన్ని మొట్టమొదట జాతీయ ఆశయంగా ప్రకటించింది. అమెరికా, రష్యా, ఇతర బహుళ సంస్కృతిక, పారిశ్రామిక దేశాలు ఈ ఆశయాన్నే ప్రకటించవచ్చు. అంతర్గత విభజనలను, కలహాలను ఇది ప్రశాంత పరుస్తుంది. సామాజిక సామరస్యం జాతీయ ఆశయంగా పెట్టుకొన్న చిన్న జాతుల స్ఫూర్తి, సంస్కృతి, సైనిక, నియంతృత్వాల వంటి రాజకీయ వైరుధ్యాల మీద ఆధారపడి ఉన్నప్పటికీ మెరుగు పడుతుంది. ఈ నియంతృత్వ పోకడల కన్నా సామరస్య విలువ దృఢమైనదని చైనా దేశ అనుభవం చాటుతోంది.

12. సమాచార ప్రాధాన్యాలు, సమాచార ఉత్పత్తి (సాంకేతికతలు) సమాచార వనరులు సమాచార సమాజాలను సృజించి చివరికి ప్రాపంచిక సమాచార నాగరికతను నెలకొల్పుతుంది. వ్యక్తిగత, సామాజిక సామరస్యాలను ప్రాధాన్యాలుగా కొనసాగి అదొక్కటే మార్గంగా నిలిపి సమాచార యుగంలో మానవతను మరింత వృద్ధి చేస్తోంది. మానవత నిరంతర ఉనికి ఈ దశలో సామరస్యంగా నిలుస్తుంది. సామరస్యం ద్వారా న్యాయ సదిశలు, ఆధారిత స్థిర అభివృద్ధి ప్రపంచీకరణ సాధ్యపడి వాతావరణ సంకటాలను అధిగమించి ప్రకృతితో సామరస్య సంబంధాలు స్థిరీకరించుకొంటుంది.

అదే సమయంలో విశ్వ వ్యాప్త సమాచార దశలో సామాజిక సామరస్యం ప్రాపంచికమని గుర్తుంచుకోవాలి. ఇదంతా కొత్త సామరస్యాన్ని ప్రపంచీకరణను ప్రాపంచిక సామరస్య - సమాచార నాగరికతకు దారి తీస్తుంది.

13. సామాజిక సామరస్య ప్రాపంచిక విలువ ప్రాధాన్యత రెట్టింపు ప్రాముఖ్యం ఉంది. సామాజిక అవగాహన, సామాజిక విజ్ఞాన సముచిత స్థాయిల ఫలితమే ఈ ప్రాముఖ్యం. దీని ద్వారా కొత్త నాగరికత ఏర్పడి కొనసాగే స్థిర అభివృద్ధి ఏర్పడుతుంది. ఇది సామరస్య అభివృద్ధికి పర్యాయరూపంగా నిలుస్తుంది. సాంస్కృతిక అంశాన్ని నిర్ధారించడంలో ఉపయోగిస్తుంది. అంటే సహజ స్వయంభరణ శక్తికి సూచికగా వినియోగపడుతుందన్నమాట.

14. సామాజిక సామరస్య ప్రాధాన్యం ఆధారంగా ప్రాపంచిక సమాచార నాగరికత ప్రాపంచిక, బహుధ్రువ, సామరస్య క్రమాన్నిసాధ్యమైన ఏకైక మార్గంగా మానవత ఉనికిని మెరుగ్గా నిలుపుతుంది. పారిశ్రామిక సంకట సమాజాలను వినిర్మితికి అనుకూల ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ ప్రాపంచిక నాగరికత స్థానిక నాగరికతల వైషమ్యాలను (సేమ్యూల్ హటింగ్టన్) సామరస్య మార్గంలో నిరోధిస్తుంది. వాటికి సాంస్కృతిక 'స్వస్థత' (టెరెన్స్ పాప్) చేకూరుస్తుంది.

## III. సామాజిక స్తరాల, స్తర వర్గాల సామరస్య సహజక్రమం

15. సామాజిక సామరస్యానికి బహుముఖ, బృహత్తరమైన, అంతర్గత సామర్థ్యం ఉంది. సామాజిక పునరుత్పత్తి, మానవజాతి పునరుత్పత్తి అవసర స్తరాలు నాలుగు సహజ క్రమాలు ఇందులో ఉన్నాయి. సామాజిక పునరుత్పత్తి నాలుగు స్తరాలను ఈ విధంగా వివరించవచ్చు.

- సామాజిక (మానవత, సామాజిక విలువలతో సహా)
- సమాచార (సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలతో సహా)
- సంస్థాపర (రాజకీయ, న్యాయ, ఆర్థికపర విలువలతో సహా)
- సాంకేతిక లేదా ఆర్థిక (పారిశ్రామిక, వ్యవసాయ విలువలతో సహా)

అవసరమైనంతగా అవి సామాజికంగా వేరుపడి ఉంటాయి. వనరుల వివిధ ప్రాధాన్యాలు నిరంతరం వాటిలో పునరుత్పత్తి అవుతుంటాయి.

- మానవ (ప్రజలు)
- సమాచారం
- సంస్థలు
- వస్తు/విషయాలు

వీటిలో మానవులకే అత్యధిక ప్రాముఖ్యం ఉంటుంది. ఏకైక విశ్వవ్యాప్త వనరుగా ఇతర సామాజిక వనరులను పునరుత్పత్తి చేస్తూ తమని తాము ఉత్పత్తి చేసుకొంటుంది. ఇతర వనరులు, స్తరాలకు ఇతర ప్రాధాన్యాలున్నాయి. కాబట్టి స్తరాలకు వేర్వేరు ప్రాధాన్యాలు, అధిక్రమాలున్నాయి. కాని ఈ అధిక్రమం సామరస్యంగా సామాజిక స్తరంతో అత్యధిక ప్రాముఖ్యంతో ప్రజలను విశ్వవ్యాప్త వనరుగా ఉంటుంది. అప్పుడు విలువలను ఇతర వనరు విధానాలను నిర్వచిస్తూ వాటి మీద ఆధారపడి ఏక కాలంలో వాటి మధ్య సామరస్యాన్ని సృజిస్తాయి.

16. స్తరాలస్ఫూర్తితో సామరస్య, సమన్వయ అంతరాధారితంగా వ్యవస్థాపితం చేయడం మానవజాతి సామాజికాభివృద్ధికి వస్త్వాశ్రయ ప్రాతిపదిక, కదిలించలేని సామాజిక సూత్రం ఏర్పరుస్తోంది. స్తరాల అధిక్రమం వారిని విడదీయలేదు విభజించలేదు. వీటి ఉనికి ఒకదాన్నొకటి వదిలి స్వతంత్రంగా ఉండదు. ఒకదాని కొకటి ప్రత్యామ్నాయంకాదు. సామాజిక అవసర స్తర వ్యవస్థలో, సామర్థ్యాలు (శ్రమ), వినిమయం/విఫణితో అల్లుకొని విడదీయరానంతగా కలిసిపోయి ఉంటాయి. మానవజాతి పునరుత్పత్తికి సమానమైన అవసరాలుగా ఉండి సమానమైన ఉత్పత్తి కనబరుస్తూ పోటీ వ్యవస్థలుగా శాఖలుగా కాకుండా అంతరాధారిత లక్షణంతో స్తరాలు పరస్పరాధారితాలుగా ఉంటాయి. అయినప్పటికీ ఏక కాలంలో విభిన్న ప్రాధాన్యాలను వాటి గతి తార్కిక వాదంలో సూచిస్తుంటాయి. ఒకస్తరం వినాశం వల్ల మరోస్తరం నాశనానికి దారి తీయవచ్చు. కాని ఒక శాఖ, వ్యవస్థ నాశం ఇతరాల నాశానికి దారి తీయదు. కాబట్టి శాఖల్లో, సంస్థల్లో వైరుధ్యాలున్నా సామాజిక స్తరాల స్వభావం వైమనస్యంతో వైరుధ్యంతో ఉండదు.

17. స్తరాలు మాత్రమే సామరస్యంగా ఉంటాయి. మానవ చరిత్రలో దాగున్న సహజ క్రమం సామాజిక వైపరీత్యాల వైమనస్యాన్ని దాటి సామరస్య సహకార స్ఫూర్తికి సాగిన తీరు స్పష్టపడుతోంది.

వైపరీత్యాలలో శత్రుత్వాలు, వ్యక్తిగత ఆసక్తుల వైమనస్యాలు, సంస్థలు, జాతులు, వర్గాలు, సమూహాలు, మతాలు, ప్రాంతాలు మొ॥ ఉండవచ్చు. వ్యక్తిగత ఆసక్తి, వైమనస్యం, అస్థవ్యస్థతకు దారితీస్తే, స్తరాల అంతర్గత సామాజిక క్రమం సామరస్యానికి దారితీస్తుంది. (ఈ స్తరాల సమాచారం కోసం, http://www.peacefromharmony.org/?cat=en_c&key=179 వెబ్‌సైట్ గమనించండి). స్తరాల భావనను పాశ్చాత్య తత్త్వశాస్త్రంలో, సామాజిక శాస్త్రంలో పైథాగరస్, ప్లాటోలు ఆలోచించడం ఆరంభిస్తే భిన్న స్వరూపంలో మాంటిస్కో, ఇమ్మాన్యుల్ కాంట్, ఆగస్ట్ కోమ్టె, కార్ల్ మార్క్స్, హెర్బర్ట్ స్పెన్సర్, విల్‌ఫ్రెడ్ పేరటో, మాక్స్ వెబర్, రాబర్ట్‌పార్క్, కర్ట్‌జాస్పర్స్, పిట్రిమ్ సోరోకిన్, టాల్కాట్‌పార్సన్స్, ఫెర్నాండ్ బ్రాడెల్, ఆల్విన్ టాఫ్లర్, జర్గెన్ హా బెర్మస్, పియరెబోర్డో, ఆంతోనే గిడ్డెన్స్, పియోతర్ జోంప్క, మాన్యుల్ కాసెల్స్, రిచర్ట్‌స్కాలర్ రోలండ్ రోబర్ట్సన్, ఉల్రిష్‌బెక్, గోరాన్ దెర్బోర్న్, అర్జున్ అప్పదురై, జేఫ్రీ అలగ్జాండర్ ఇంకా ఇతరులు కొనసాగించారు (ఇంకా వివరాలకు http://www.peacefromharmony.org/?cat=en_c&key=169 వెబ్‌సైట్ గమనించడండి).

18. సమాజ సామరస్య స్తరాలు జనాభా వర్గస్తరాల ఉత్పాదక ఉపాధి స్వభావాన్ని నిర్ధారిస్తుంది. అది ప్రత్యేకించి నిర్ధారిత సామాజిక స్థిర వనరుల ఉత్పాదన మీదే ప్రాథమిక ఉపాధి ఆధారపడి ఉంటుంది. నాలుగు సామాజిక స్తరాలలో ప్రతి ఒక్కటీ దానికి సబంధించిన స్తరవర్గం మీద ఆధారపడి ఉంటుంది :

1. సామాజిక వర్గం :- సామాజికస్తరంలో ఉండే ప్రజల మీద ఆధారపడి ఉంటుంది. విద్య, ఆరోగ్యసంరక్షణ, శిశుసంరక్షణ, సంక్షేమం, క్రీడల రంగాల్లో ఉండే శ్రామికులు; వేతనేతర సొమ్ము ఆర్జించే ప్రజలు; ఇల్లు చక్కబెట్టేవారు, పిల్లలు, విద్యార్థులు, నిరుద్యోగులు, పదవీవిరమణ చేసిన వారు, వైకల్యం ఉన్నవారు ;

2. సమాచార వర్గం :- సమాచార స్తరంలో ఉండే ప్రజలు : శాస్త్ర విజ్ఞాన, సాంస్కృతిక, సమాచార ప్రసార, సమాచార సేవల్లో శ్రమించే శ్రామికులు ;

3. సంస్థావర్గం :- సంస్థాస్తరంలో ఉండే ప్రజలు : యజమాన్యం, రాజకీయాలు, న్యాయం, ఆర్థిక, రక్షణ, పోలీసు భద్రతలో ఉండే శ్రామికులు ;

4. సాంకేతిక వర్గం :- సాంకేతిక స్తరంలో ఉండే ప్రజలు : పరిశ్రమ, వ్యవసాయం, రవాణా, ఆహారం, శుభ్రత, సంబంధిత సేవల్లో ఉండే శ్రామికులు.

వస్త్యాధార వర్గ భేదాలకన్నా, పునరుత్పాదక ఉపాధి వర్గస్తరాలు ప్రాథమికం. ఆస్తియాజమాన్యం, తాత్కాలికం, పాక్షికం, అంతర్గతంగా అసమానం కాని పునరుత్పత్తి (స్తర) ఉపాధి నిరంతరం, విశ్వజనీనం, అన్ని మానవ కార్య కలాపాల్లో అంతర్గతంగా సమానం, అయితే గుణాత్మకంగా వేరుగా ఉంటుంది. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=180).

19. స్తర వర్గాలు ఆస్తి, ఇతర ఆర్థిక ఆస్తిపాస్తుల సంబంధంతో తేడా చెందవు. స్తర ఉపాధి దృష్ట్యా తేడా చెందుతాయి. సంప్రదాయ ఉన్నత / నిమ్నవర్గాలు యాజమాన్యం / ఆస్తియాజమాన్యం, వస్తుసంపద అందుబాటు / అందుబాటులో లేకపోవడంతో తేడా చూపుతాయి. స్తరాలు సమంగా అవసరం, వాటి అనువర్తన అవసరమే కాబట్టి స్తరవర్గాల సామాజిక స్వభావం ప్రాథమికంగా సామరస్యంతో ఉండి సహకారం, భాగస్వామ్యం కోరుతుంటాయి. సామరస్యం, వర్గ వైరుధ్యాన్ని వైపరీత్యాలుగా దూరంగా ఉంచుతాయి. ఆగస్టే కోమ్టె లోగడ బూర్జువాల ప్రోలెటిరేటియట్ వర్గాల మధ్య సామరస్యం ఉండాలని కలవరించాడు. అది ఊహగా మిగిలింది. ఆనాటికే శ్రామికులు, యాజమాన్యం అసమానంగా ఉండిపోయారు. స్తరవర్గాలు పరస్పరాధారితాలు సామరస్య సామర్థ్యంగా గలది. అవి పరస్పరసాయం, సహకారం, సంరక్షణ, వర్గ ప్రేమను వ్యక్తం చేస్తుంటాయి.

19 ఎ) మధ్యతరగతి వర్గం ఉనికి పారిశ్రామిక సంకట నాగరికతలోని వైమనస్య సామాజిక వర్గాల మధ్య వారధిగా నిలిచింది. దీనిద్వారా కొనసాగే సామరస్య సామాజికాభివృద్ధికి పునాది ఏర్పడి పారిశ్రామిక సంకట నాగరికత నుంచి సామరస్య సమాచార నాగరికతకు సంధి దశ ఏర్పడింది. అయినప్పటికీ, ఈ మధ్య తరగతి మానవజాతిలో సగభాగమైంది. మరోసగం పారిశ్రామిక నాగరికత, ప్రపంచీకరణ వెలువరించిన సమ్మోళన ప్రభావమైన ఆర్థిక దాస్యంలో మునిగిపోయింది. ప్రపంచ మధ్య తరగతి సామరస్య సముదాయంగా అతి బీద సముదాయం నుంచి పరివర్తన చెంది మధ్య తరగతి అయింది. అదే మధ్య తరగతి సమాచార నాగరికత కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాతిపదికగా మారింది. (ఈ వ్యాసంలోని 34-36 భాగాలను గమనించండి) (మధ్యతరగతి, స్తర వర్గాలకు వెబ్సైట్ http://www.peacefromharmony.org/?cat=ru_c&key=283 చూడండి (రష్యన్ భాషలో)).

20. స్తరాలకు అదనంగా స్తర వర్గాలు సామరస్యస్ఫూర్తితో ఉంటాయి. నాలుగుస్తర వర్గాలలో ప్రతి ఒక్క దానికి సామాజిక అవసరాలు, సామర్థ్యాలు, శ్రమ, ఉపాధి, ఆస్తి, ద్రవ్యం, పంపిణీ,

వినిమయం/విఫణి ఉంటాయి. సామరస్య స్ఫూర్తితో సాగుతాయి. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=180).

21. స్తర వర్గాల సమత్వం ద్వారా సామాజిక వర్గంలో ఉండే అధిక్రమ సామాజిక నిర్మాణ ప్రాధాన్యాన్ని కాదనలేం, సామాజికస్తరం సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇస్తుంది. అదే సమయంలో సామాజిక వర్గం బాల బాలికలకు వారి క్షేమం సామాజిక వర్గం అవసరాలకు ప్రాధాన్యం ఇస్తుంది. ఆ సామాజిక వర్గాలు ప్రత్యక్షంగా వారికి బాధ్యత వహిస్తాయి. తల్లిదండ్రులు, పగటి సంరక్షణ కార్మికులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సంరక్షణ, వృత్తి పరమైన వారు ఈ వర్గంలో ఉంటారు. మరో వంక బాలబాలికల శాసనపర ప్రాతినిధ్యం దీనికి సంబంధించి సంస్థాగతమైన ప్రాధాన్యత హామీ సమాజ వర్గానికి సంబంధించి సమాజానికి లభిస్తుంది. బాల్యం నుంచే ప్రజల, జాతుల, వర్గాల, వృత్తుల సమగ్రత, గుణాలు జనిస్తుంటాయి. కాబట్టి సమాజంలో బాలబాలికలకు ప్రాధాన్యత, వారికి భాధ్యత వహించే సామాజిక వర్గానికి ఏ పోటీ ఉండదు.

22. సమాజం వ్యక్తి ప్రప్రదమంగా స్తర నిర్మాణంలో సంధించడం / సమ్మతించడం మానవజాతి పునరుత్పత్తికి తోడ్పడే నాలుగు సామాజిక స్తరాలకు-సమాజ, సమాచార, సంస్థ, సాంకేతిక స్తరాలు వ్యక్తిగత జీవితంలోని నాలుగు ప్రత్యుత్పత్తి స్తరాలకు సరిపోలుతాయి.

- గుణం (పరివీక్షణ, విలువలు, నైతికత్వాలతో సహా)
- చేతనత్వం (సమాచారం, పారమార్థిక సంస్కృతితో సహా)
- బుద్ధి/నిష్ఠ (ఉద్దేశం, వ్యక్తిగత క్రమంతో సహా)
- శరీరం (భావోద్వేగాల, అంతశ్చేతన, శరీర ధర్మాలతో సహా)

వ్యక్తిలో ఉండే ఈ నాలుగుస్తరాలు, వ్యక్తిగత అవసరాలు, సామర్థ్యాలు, శ్రమ, ఉపాధి, ఆస్తి, వ్యాప్తి, వినిమయ సంబంధాలతో సరిపోలుతుంటాయి. వ్యక్తిగతస్తరాలతో అవసరాల, సామర్థ్యాల, భావప్రసారాల, వినిమయస్తరాలతో అంతఃసంబంధాలు కలిగి ఉంటాయి. వ్యక్తి సామరస్యాభివృద్ధి అంటే తనస్తరాల అభివృద్ధితో సామరస్యం పంచుకోవడం అన్నమాట. వ్యక్తి జీవనంలో (తను ప్రముఖంగా వినియోగించు కోవడం) ఉండే నాలుగుస్తరాలకు తగునిష్పత్తిలో, సమతూకంతో తన ఉద్యోగంలో ఉండే వైపరీత్యాలను (సంకుచిత్వం, ఏకపక్షంగా ఉండటం) దాటుకు రావడం. మానవస్తర సామరస్యం (వ్యక్తిగత సామరస్యం) సామాజిక సామరస్యంతోనూ విలోమంగా పోలుతూ

ఉంటాయి. మానవ జీవితంతో ముడిబడిన విశ్రాంతి, ఆరోగ్యం, నాణ్యతలు అంతే కాకుండా సమాజ ఉనికిలో ఉండే నాణ్యత మొ॥ వ్యక్తిగతస్తరాల సామాజిక స్తరాల సామరస్యం నుంచి నిష్పన్నాలు. (మరింత సమాచారం కోసం http://www.peacefromharmony.org/?cat=en_c&key=178 వెబ్‌సైట్ చూడండి).

22 ఎ) సామరస్యం గల వ్యక్తిని సమయంతో పాటు సొమ్మును తగు నిష్పత్తిలో పంపిణీ చేయడమనే లక్షణం ద్వారా గుర్తించవచ్చు. ఇది ఖర్చు చేయడంలోనే కాకుండా ఆర్జనలో జమ చేయడం కనిపిస్తుంది. తనతో పాటు ఇతరుల సామరస్యాభివృద్ధిలో ఆసక్తిని దాతృత్వం నిరంతర దానగుణంతో కనబరుస్తాడు. తన సంపదలను, ఆదాయాన్ని ఇతరుల కోసం ప్రత్యేకించి తల్లి దండ్రులకు, సంతానానికి కేటాయించి ఖర్చు చేస్తాడు.

22 బి) వ్యక్తి అభివృద్ధిని సామరస్య పరిధికి ఉదాహరణగా శ్రామిక విద్యార్థి క్లబ్ 'డెమిఅర్జ్' (1976-80) ను రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను పేర్కొనవచ్చు. (రష్యన్ భాషలో ఉన్న http://www.peacefromharmony.org/?cat=ru_c&key=305 వెబ్‌సైట్‌ను చూడండి).

22 సి) మూడేళ్ళు, అంతకుమించిన వయస్సుగల పిల్లల అభివృద్ధి, సామరస్య పరిధి ఉదాహరణలకు రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని, "బాలబాలికల సమగ్రాభివృద్ధి అధ్యయనం'లో (1985-86) గమనించవచ్చు. (రష్యన్ భాషలో ఉన్న http://www.peacefromharmony.org/?cat=ru_c&key=295 వెబ్‌సైట్‌ను చూడండి).

23. ఉపాధి పరిధిలో వ్యక్తి సామాజిక స్తరానికి, జనాభా స్తరానికి సరిపోలుతుంటాడు. వ్యక్తి జీవనాన్ని ఉపాధి సామాజిక స్తరాల దానికి సరిపోతే శ్రేణిస్థానాల మార్పులుగా వర్ణించవచ్చు అంటే స్తరవర్గాల మధ్య మార్పులన్నమాట. కులధార్ఢ్యత వర్గ స్తరాల నిది అణగారుస్తుంది; అంటే వ్యక్తి కఠినమైన కుల / వర్గబంధనాన్నించి విడుదల చేస్తుంది. సంప్రదాయ పరిశ్రమ వర్గాల వైరుధ్యాలనుంచి దూరంగా ఉంచుతుంది. స్తరవర్గాల వాటి వర్గాల నుంచి మార్పు చెందే స్వేచ్ఛ కలగజేస్తాయి. వర్గాల మధ్య తన్యత పెరగడంతో వ్యక్తి విశ్వజనీన వర్గ నటుడిగా మారిపోతాడు. అతని ప్రాథమిక సమయం, ఒక స్తరంలోని ఉపాధి ప్రాముఖ్యం ఒకే స్తర వర్గానికి చెందుతాడని నిర్వచిస్తుంది. ఈ విషయం ద్వారా వ్యక్తితాను ఏ సొంతస్తరానికి / వర్గానికి చెందుతాడో సూచిస్తాడు. సామాజిక స్తరాల స్తర వర్గాల సామరస్యం వ్యక్తిస్తరాల సామరస్యానికి దారి తీస్తాయి. అలాగే

వ్యతిరేకంగానూ ప్రభావం చూపి దృఢమైన సామాజిక వ్యక్తిగత పునాదులేర్పరిచేందుకు సృజనచేసి, కొత్త సామరస్య సమాచార నాగరికత ఏర్పరిచేందుకు దోహదం చేస్తుంది. విశ్వజనీనంగా స్తరాల సామాజిక సామరస్య సామర్థ్యం వ్యక్తిగత స్థాయిలో 21వ శతాబ్దిలో ఆరంభమయింది. సామరస్య సమాచార ప్రపంచ నాగరికతకు నాంది పలికింది.

23 ఎ) **తుది నిర్వచనాలు:** విశ్వ, సమాజ, మానవుల సహజమైన అత్యధిక శక్తివంతమైన సృజనాత్మకశక్తి సామరస్యం. సమాజం, మానవుల అత్యధిక శక్తివంతమైన సృజనాత్మకశక్తి. సామాజిక సామరస్యం ఎందుకంటే అది చేతనావృతమైన నిర్ణయాలు, చర్యల మీద ఆధారపడి ఉంది. అంటే చే.స.- చర్యలు, చే.స. కార్యకలాపాలు, చే.స.-సృజన, చేస యత్నాలు,చే.స. పరికర్మ, చే.స. తోడ్పాటు మానవ, సామాజిక మౌలిక స్తరాల మీద ఆధారపడి ఉంటాయి. (చే.స. అంటే చేతనాత్మక సమన్వయం) ఈ స్తరాలు సమాజ, మానవుల ప్రధాన, మౌలిక భిన్నత్వాన్ని చాటుతుంటాయి. కాబట్టి సమాజంలో స్తిరవర్గాల చేతనాత్మక అంగీకారం మానవుల్లో ఉండే స్థలావసరాలు, సామర్థ్యాలు సామరస్యశక్తి బలానికి ఏకైక మౌలిక వనరు. చే.స.-సృజన, సామరస్యశక్తికి అత్యధిక రూపం పారస్పరిక ప్రేమ. ప్రేమ ఉదాహృతం ఆదర్శ సామరస్యం. సామరస్యం ఉదాహృతంప్రేమ. ఆ విధంగా సామరస్యం ప్రేమకు సంరక్షణకు, సహాయానికి సంబంధీకం. సమాజస్తరాల, మానవుల ద్వారా లభించే సామరస్యశక్తి సామాజిక గాయాలను వైపరీత్యాలను, రోగ జనితాల నుంచి కాపాడుతుంది. వినాశం కాని ప్రపంచ శాంతిని స్థాపిస్తుంది. సహ సృజనను, పరస్పర సంరక్షణ, స్వయం, ప్రజలందరి సమృద్ధిని కలగజేస్తుంది. సామరస్య శక్తి అత్యధిక మానవ మాన్యత, మానవ పోటీ ఏ రూపంలో ఉన్నా నాణ్యతతో అధిగమించి అవినాశ చోదక శక్తిగా సామరస్య శక్తి తోడ్పడుతంది. సమాజంలో, మానవుల్లో ఉండే సామరస్య శక్తి (అంతర్గత స్తరాల్లో ఉండే శక్తి) అసామరస్య బలాలుగా, ప్రతి చర్యలుగా వెలువడుతుంది. యుద్ధం, శతృత్వం, విధ్వంసం, విభజనత్వం అసహనం, అమర్యాద, గేలి, అన్యాయం, పేదరికం, అన్యాక్రాంతత మొ॥ రూపాల్లో ప్రతిచర్యలుంటాయి. వీటివల్ల అస్థవ్యస్థత ఏర్పడుతుంది. మానవజాతి యొక్క సృజనాత్మకశక్తి తగ్గిపోతుంది. పరస్పర సహాయతత్వానికి విఘాతచర్యలు కల్పిస్తుంది. సామాజిక అనుకూల శక్తుల మానవత్వాన్ని అడుగంటిస్తుంది. మానవ, సహజ, తయారీ వనరుల ప్రముఖ భాగాలను నిర్ద్వంద్వంగా నాశనం చేస్తుంది. సామరస్య శక్తి సమాజంగా అందరిలో, సమాజంలోని అన్ని విభాగాల్లో ఉంటుంది. అయితే దాన్ని పాక్షికంగా లేదా అసమర్థంగా ఉపయోగించడమో చేస్తున్నారు. ప్రజలకు ఇప్పటి వరకూ తెలియదు కాబట్టి దాన్ని మౌలిక మూలంగా వినియోగించరు. కాని అది సమాజమానవ స్తరాల్లో ఇమిడి ఉంది. ఈ వనరు

మొట్టమొదట చతుర్ముఖ సమాజ శాస్త్రం, సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం వెలికితీసింది. జాగృతి, విజ్ఞానం, సమాజ, మానవస్తరాల్లో ఉండే సామరస్య శక్తి ఉపయోగం అనేవి పరిణామంలోని ఈ కొత్త దశలో మానవజాతికి చారిత్రక సాధనాశయం కావాలి.

# IV. స్తర సామరస్య సాంకేతిక పరిజ్ఞానం

24 అక్టోబర్ 2006 లో సామరస్య సమాజ లక్ష్యం దిశగా చైనా తలపడటంతో మానవత్వం కొత్త పుంతలు తొక్కింది. వ్యక్తి జీవనం, సామాజిక పునరుత్పత్తిలోని నాలుగు స్తరాల సామరస్య సామర్థ్యం దాని సమగ్ర విజ్ఞానం (పరిశోధన), చేతనాత్మక ఉపయోగం (అనుసరణ) తెలుసుకొనే అవకాశం వచ్చింది.

24ఎ) 2006 సంవత్సరం పారిశ్రామిక సంకట స్థితినుంచి సామరస్య సమాచార నాగరికతకు ప్రస్థానాన్ని సచేతనాత్మక స్థిత్యంతరకాలంగా ఆరంభించిందని చెప్పాలి. ఒకనాగరికత నుంచి మరోదానికి స్థిరంగా ఎప్పుడు స్థిత్యంతరం మొదలయిందన్నది చెప్పడం కష్టమే. 21-06-1948 న మొదటి కంప్యూటర్ కనిపెట్టడంతో ఆరంభమయి ఉండవచ్చు. (http://www.dai.ed.ac.uk/homes/cam/fcomp.shtml), లేదా 29-10-1969 న మొదటి ఇంటర్నెట్ - ప్రోటోటైప్ - అర్పనెట్ -ఆన్ (http://www.livinginternet.com/i/ii_arpanet.htm). లేదా 1977 లో ఆపిల్ **II** మొదటి వ్యక్తిగత కంప్యూటర్‌తో, లేదా మొదటి ఐబిఎమ్ పిసి (IBM PC) తో 1981 (http://www.webopedia.com/TERM/p/personal_computer.html)? తో ఆరంభమయి ఉండవచ్చు. 2006లో స్థిత్యంతర దశను గమనించినా ఇంకా ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. రెండు లేదా మూడు తరాల (40-60 ఏళ్ళు) కొనసాగవచ్చు. జనాభా మెజారిటీ స్తరాల, సంస్థల సామరస్యానికే కాకుండా కొత్త సమాచార, రాజకీయ, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక సాంకేతిక పరిజ్ఞానాలు సామరస్య స్తరాల్లో ఏర్పడటానికి ఈ సమయం అవసరం.

25. సామరస్యీకరణ పరిగణనకు, సామరస్యాభివృద్ధి పరిమాణాత్మక భావనకు వ్యక్తిగత, సామాజిక స్తరాల గతిశాస్త్ర పరిమాణాత్మక విశ్లేషణకోసం స్తర లేదా చతుర్ముఖ స్థూలగణాంకాలను వృద్ధిచేశారు. ఈ గణాంకాల వల్ల సామరస్య సామర్థ్యాలకు స్తర సూచికలను ఏర్పరచే వీలుంది. ఇవన్నీ లాభ

గణాంకాలు కావు, సామరస్య గణాంకాలు మాత్రమే (http://www.peacefromharmony.org/?cat=en_c&key=176). రష్యాకు స్తర వర్గాల సూచికలను ఈ విధంగా గుర్తించారు. ఏదేశానికైనా ఎంత మంది కార్మికులవసరమో ఆ విధంగా తగినంత నిధులతో ప్రపంచానికి కూడా తయారు చేసుకోవచ్చు.

26. స్తర స్థూల గణాంకాలమీద ఆధారపడి అన్ని స్తర వర్గాలకు, సమాజంలో అన్ని స్తరాలకు కొత్త సమాచార సాంకేతిక పరిజ్ఞానాలను అవసరమైనవి తయారు చేసుకోవచ్చు. మానవత్వ, అభివృద్ధి, విద్యా సాంకేతిక పరిజ్ఞానాలను వ్యక్తిగత సామరస్యాభివృద్ధి, వ్యక్తిగత పెరుగుదల కోసం ప్రత్యేకించి ఈ గణాంకాలు అవసరం, అదీ 10 వ ఏట నుంచే ఆరంభించాలి (http://www.peacefromharmony.org/?cat=en_c&key=177).

27. వ్యక్తిగత విపరీతాలను, వ్యతిరేక భావనలను తరిగించేందుకు సామరస్య విద్య ఒక మార్గం. సమతౌల్య సమాచారం, సమాజంలో ఉండే నాలుగుస్తరాల గురించి, వాటికి ఉండే వ్యక్తి ప్రాధాన్యం గురించి శిక్షణను వ్యక్తికి అందించడం సామరస్య విద్య. విద్యార్థులకు పాఠశాల పూర్వం నుంచీ విశ్వ విద్యాలయాలు, విద్యావిషయక సంస్థలలో సామరస్య విద్యను ప్రతి సంస్థలో అందించడం విద్యాప్రక్రియలు, ప్రణాళికలు వాటి నిర్మితి సమాజ, వ్యక్తి సహజస్తరాలతో సరితూగుతాయి. కుటుంబంలో లభించే సామరస్య విద్యకు తులనాత్మక నిర్మాణం ఉంటుంది. సామరస్య విద్యా సంస్థల సంస్థీకరణలో నాలుగుస్థరాలు - సమతూక సంశ్లిష్టాలు / బ్లాక్‌లు / విద్యారంగాల సంయోజనలు ఉండి సమాజంలోని వ్యక్తిలోని నాలుగుస్తరాలకు సరిపోలుతాయి. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=53). నిర్మితిలోని ప్రాపంచిక ఐక్యత, సామరస్య విద్యా సంస్థల సంస్థీకరణ వివిధ సంస్కృతుల, స్థానిక నాగరికతల సముచితత్వంలో కూడి ఆదర్శంగా భిన్నత్వాన్ని విషయపరంగా సూచిస్తుంటుంది. బాలబాలికల ప్రాతినిధ్యంతో సృజించి సామరస్య విద్యను ప్రాపంచికంగా స్థిరపరిచి అధిక సంఖ్యలో (50% మించి) చేయగలిగితే రెండుమూడు తరాలలో (40-60 ఏళ్ళలో) సామరస్య ప్రజలు ఉండటం తథ్యం. దాంతో సామరస్య సమాచార నాగరికత అనుకూలంగా ధ్రువీకృతమవుతుంది.

28. సామరస్య జ్ఞేయం, సృజన, అభివృద్ధికి మానవజాతి జీవనం / ప్రత్యుత్పత్తి నాలుగుస్తరాల్లో గుణాత్మక పరివర్తన అవసరం. సంస్థాగతస్తరాల మీద మొదట ప్రభావంచూపుతుంది. తరువాత తగిన నిధులతో మానవజాతి సమగ్ర యత్నాలను రాజకీయ/చట్టపరమైన దిశగా మరల్చవచ్చు.

29. శుద్ధ (రెండు వర్గాల) పెట్టుబడి వాదం, రాజీపడని (వర్గరాహిత్య) సమాజవాదం సామాజిక పునరుత్పత్తి ఆధునిక వ్యవస్థా రూపాలుగా స్తర సహజ క్రమాల, స్తరవర్గాల సామాజిక సామరస్యానికి జతపడవు. పెట్టుబడివాదం, సమాజవాదం, వాటివివిధ పరివర్తనలు పారిశ్రామిక-సంకట నాగరికత ఉత్పత్తులుగా కొనసాగుతూనే ఉంటాయి. సామాజిక సామరస్యం పెట్టుబడిదారి వాదం లేదా సమాజ వాదంలో పూర్తి సామర్థ్యాన్ని చేరుకోలేదు. వేర్వేరు మాధ్యమాల ద్వారా ఈ రెండూ రాజకీయ - సామాజిక వ్యవస్థలు ఆస్థిసంబంధాల మీద ఆధారపడి ఉన్నాయి. అవి (పోటీ) సామాజిక వర్గ శాఖలు, లేదా రాజకీయ (ఉద్యోగ స్వామ్య) విభాగాల మీద స్థితమై ప్రకృతికి వ్యతిరేకంగా ఉండి సామాజిక సామరస్య సృజనకు బదులుగా ఆస్థి పునఃపంపిణీ ప్రాధాన్యతను సూచిస్తాయి. ఏమయినా పెట్టుబడివాదం, సమాజవాదం నుంచి శాంతియుతంగా పరివర్తన చెందుతూ ప్రంచవ్యాప్తంగా సామాజిక సామరస్యం గరిష్ఠీకరించి సామరస్య - సమాచార నాగరికతకు సాగవచ్చు. చైనాదేశం ఈ విధంగా సమాజవాదం నుంచి సామరస్యం దిశగా సాగుతోంది. సమాజ వాదం నుంచి సామాజిక సామరస్య స్థిత్యంతరానికి కమ్యూనిస్ట్ బహుపార్టీ వ్యవస్థ దారితీస్తోంది. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=262). ఇదేవిధంగా స్కాండినేవియన్ దేశాలుకూడా సంపన్నులు బీదలకు మధ్య వైపరీత్యాలను తగ్గించే యత్నాలు చేసి పెట్టుబడి దారి వాదం నుంచి సామరస్యదిశగా సాగుతున్నాయి. భవిష్యత్తులో ఈ మార్గాలతో పాటు, ఇతర శక్తివంతమైన మార్గాలు ఇతర దేశాలు అవలంబించవచ్చు వాటి ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సామరస్య సమాచార నాగరికత స్థిరపడుతుంది. పెట్టుబడివాదం, సమాజ వాదం రెండూ ప్రగతిశీల దృక్పథాలుగా సామాజిక సామరస్యంగా మారిపోవచ్చు.

30. మొదటి అంచెగా వ్యవస్థ / రాజకీయ నిర్దేశంగా సామాజిక సామరస్య పార్టీలను సృజించాలి. అవి ప్రపంచవ్యాప్తంగా వాటి స్తర వర్గాలను వ్యక్తీకరించాలి. స్తర పార్టీల (నాలుగు పార్టీల రాజకీయ వ్యవస్థ) స్తర వర్గాల సామాజిక సామరస్యాన్ని ప్రదర్శిస్తుంది. ఆ విధంగా స్తర ప్రజాస్వామ్యం స్థిరమవుతుంది. సామాజిక సామరస్యం కోసం ప్రపంచ వ్యాప్త ఉద్యమాన్ని సృజించడం అనేది స్తర నిర్మాణంలో ప్రాంతీయ విభాగాలు, ప్రపంచవ్యాప్తంగా అవసరంకూడా సామాజిక సామరస్య సంబంధ సంస్థల అన్నీ నాలుగు స్తర నిర్మాణాలను ప్రతి బింబిస్తూనే ఉంటాయి. అన్ని స్థాయిల్లో స్తరవర్గాల సమాన ఆసక్తులను స్తర భావన ప్రసార సమాన హక్కులను సమన్వయం చేస్తూనే ఉంటాయి.

30ఎ) మొదటి స్తర ప్రజాస్వామ్య పార్టీ తొలిరూపం (ప్రోటోటైప్) గా 'స్తర ప్రజాస్వామ్య సమూహం' 1993 లో సెయింట్ పీటర్ బర్గ్ పార్లమెంట్‌లో సృజించడం జరిగింది. (http://www.peacefromharmony.org/?cat=ru_c&key=282) (రష్యన్ భాషలో)) సెయింట్ పీటర్ బర్గ్ కార్యనిర్వాహక, శాసన పర అధికారం కోసం స్తర వ్యవస్థీకరణ ప్రాజెక్టులను రూపొందించింది (http://www.peacefromharmony.org/?cat=ru_c&key=310 (రష్యన్ భాషలో)). పారిశ్రామిక సంకట సమాజం నుంచి సామరస్య సమాచార నాగరికత స్థిత్యంతర దశకు ఈ ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యం వహిస్తాయి.

31. సామాజిక సామరస్య సంస్థ స్తర నిర్మాణం, వ్యవస్థ రాష్ట్రస్థాయిలో స్తర ప్రజాసామ్యాన్ని సృజిస్తాయి. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=13). స్తర ప్రజాస్వామ్యం మొదటి లక్షణ మేమంటే సంపూర్ణత్వం. ఎన్నికల్లో జనాభాలోని ప్రతి ఒక్కరి ప్రాతినిధ్యం పిల్లలకూ ఉంటుంది. వేర్వేరు దేశాల్లో పిల్లల శాతం 20 నుంచి 50 దాకా మొత్తం జనాభాలో ఉంటారు. స్తర ప్రజాస్వామ్యానికి మొదటి దశలో పిల్లల తరపున తల్లిదండ్రులే ప్రాతినిధ్యం వహిస్తారు. సామరస్య పరంగా సమంగా రాజకీయ, ఆర్థిక, ఇతర అధికారాల పంపిణీ స్తర వర్గాల వారి ప్రతినిధులకు అన్ని అధికార నిర్మాణాలలో జరగడం రెండో లక్షణం. ఇది మొదట రాష్ట్రంలో పార్లమెంట్ నాలుగుస్తరాల్లో ప్రభుత్వం నాలుగుస్తరాల్లో జరుగుతుంది. అహింస మూడోలక్షణం. సంప్రదాయ సమాజాలన్నీ వైరుధ్య వర్గాల పోటీ ఆసక్తులను గుర్తించే వ్యవస్థతో ఉండి రాష్ట్రం హింస వైపుకు మొగ్గేలా చేస్తూ ఉంటాయి. కాని స్తర ప్రజాస్వామ్య అహింస మీద ఆధార పడకుండా వైరుధ్యహీనంగా కొనసాగుతుంది. సమాజం స్తర సామరస్య వర్గాల మీద నిర్మితమయితే వైరుధ్యరహిత స్వభావంతో ఉంటుంది కాబట్టి హింసను ఉపయోగించే అవసరం రాదు. కాని సామరస్య సాధనాలకు రాష్ట్రం మార్పుచెందాలంటే ఎన్నో దశాబ్దాల స్థిత్యంతరం అవసరం. నాల్గుపార్టీల రాజకీయ వ్యవస్థ స్తరంలో ఉండటం నాలుగో లక్షణం.

31ఎ) వేర్వేరు దేశాల్లో ఉండే ప్రపంచస్తర నిర్మాణం వల్ల దేశాల మధ్య ఉండే హద్దులు తొలగి ప్రపంచమే చిన్న గ్రామంగా మారిపోతుంది. అయినా దేశానికి స్థానిక నియమావళి అవసరం. ఈ ప్రక్రియకు ఆరంభం యూరప్‌లో యూరోపియన్ యూనియన్ ఏర్పాటు. ఇది 27 దేశాల ఐక్యఘటన.

32. స్తర రాష్ట్రం ప్రధాన ఆశయాలలో సామరస్య యత్నాలను, విధానాలను ఎప్పటికప్పుడు సమీకరించుకొని భాగస్వామ్యం, అంగీకారం, పరస్పర సహాయం స్థితిగతులేర్పరిచి సామాజిక సామరస్యాన్ని స్తర వర్గాల మధ్య స్థితం చేయాలి. కాబట్టి స్తర ప్రజాస్వామ్యం దేశాన్ని, రాష్ట్రాన్ని హింసా సాధనం నుంచి సామరస్య పరికరంగా పరివర్తన చేస్తుంది (వైరుధ్యాలు లేకుండా ఉండే) సామరస్య వ్యక్తులు, సామరస్య స్తర వర్గాలు సామరస్య దేశానికి ఆధారం. కాబట్టి విధానాల ఏర్పాటుకు, పర్యవేక్షణకు సామరస్య విధానాలకు దేశానికి హింస అవసరం లేదు. ప్రజల సమూహాల మధ్య చెలరేగే అవాంఛనీయ ఘటనలకు, హింసకు, ప్రతిఘటనకు రక్షణగా రాష్ట్ర హింసావిధానాలు (పోలీసులు, కారాగారాలు మొ॥) ఉపకరిస్తాయే తప్ప సామరస్య వ్యక్తులకు హింసామార్గాలే అక్కర్లేదు. స్తర రాష్ట్రం ప్రాథమిక సంస్థగా స్తర వర్గాల మధ్యసామాజిక సామరస్య నిర్వహణకు, సాధనకు ఉపయోగిస్తుంది. సామరస్య నాగరికత వర్ధనానికి నాలుగు పార్టీల రాజకీయ వ్యవస్థ, నాలుగు స్తరాల పార్లమెంట్, నాలుగు స్తరాల పరిపాలక వ్యవస్థ అవసరం. స్తర ప్రజాస్వామ్యం అనేది సమాంతరంగా సంప్రదాయ, పారిశ్రామిక ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయంగా మారింది. రానురాను ఇవన్నీ అదృశ్యం అవుతున్నాయి. *"దీనికి కారణం ప్రజాస్వామ్య నియంతృత్వం........ విలోమ నిరంకుశత్వం"* (టెరన్స్ పాప్)

33. అన్ని స్తరాల్లో ఉండే సంప్రదాయం వైపరీత్యాలను (అసామరస్యాలను) క్రమంగా శాంతియుతంగా అధిగమించడమే స్తర రాజకీయ వ్యవస్థ (స్తర ప్రజాస్వామ్య) మౌలిక ఆశయం. ఆర్థిక స్తరంలో బీదరికం, సంపన్నతల వైపరీత్యాలు ఆర్థిక శత్రుత్వానికి దారి తీస్తుంటాయి. రాజకీయ స్తరంలో అధికారం, అధికారేతరాలు రాజకీయ శత్రుత్వానికి దారితీస్తాయి. సమాచార స్తరంలో సంస్కృతి, సంస్కృతేతరాలు, విద్య, అవిద్య సాంస్కృతిక శత్రుత్వానికి, దారితీస్తుంటాయి. సామాజిక స్తరంలో అహంకారం, పరహితత్వం దృఢ నైతికత్వం, అనైతికత్వం సామాజిక శత్రుత్వానికి దారి తీస్తుంటాయి. సామరస్యం ఈ శత్రుత్వాలతో సరిపడక క్రమంగా మరోసృజనాత్మక స్థితిని విద్యా సాంకేతిక విధానాలను శాంతియుత పరిమితి, నియమావళితో రూపొందిస్తుంది. ప్రతిస్తరంలోనూ అసామరస్య వైపరీత్యాలను అధిగమించే మార్గాలను, మాధ్యమాలను అనుకరించడానికి ఏర్పరచుకునే అవకాశం ఉంటుంది.

34. ఆర్థిక సామరస్యీకరణ వ్యూహాభివృద్ధికి అంటే సంపన్నత, దారిద్ర్యం మధ్య ఆర్థిక శత్రుత్వం రూపుమాపాలంటే, అధిగమించాలంటే స్తర స్థితుల్లో నిష్పత్తులను స్థిరీకరించాలి; సంపన్నుల్లో సంపద అనుమతించ దగిన స్థాయిల్లో పెరుగుదల ఉండి బీదరికంలో ఉన్న వారి సంపద

పెరిగేస్థాయి నిష్పత్తితో సరిపోవాలి. సంపన్నులు, బీదల స్థితిగతుల మెరుగుదలకు, పెరుగుదలకు పాటుపడి ప్రోత్సహించినప్పుడే ఆధారిత పెరుగుదల సాధ్యం. అలాగే ప్రపంచ కార్పోరేషన్ల లాభాలు ప్రతిదేశంలోనూ పరిమితమే. సాధారణంగా ఇవి దేశపేదరిక స్థాయిలో ఉండే మార్పుల మీద ఆధారపడి ఉంటాయి. ఈ నిష్పత్తుల మధ్య ఉండే అంశాలు దృఢంగా, స్థిరంగా ఉండవు. కనిష్ఠ పెరుగుదలనుంచి గరిష్ఠ పెరుగుదలకు తేడాపొందుతూ వాస్తవిక, ప్రదర్శిత పెరుగుదలతో సరిపోలుతూ పేదల మెరుగుదలకు జోడింపు పొందుతాయి. (స్థానిక అధికారులు, జనాభా లెక్కల వారు లంచం తీసుకోవడం నుంచి ఇవి నిరుత్సాహ పరుస్తాయి) వేర్వేరు స్థాయిల్లో లభించే వనరుల మీద ఆధారపడి కొన్ని దేశాల్లో, ప్రాంతాల్లో ఇతర దేశ, ప్రాంతాలకంటే దీర్ఘకాలంలో కాని పేదరిక క్రమ స్థిత్యంతరత తొలగకపోవచ్చు. ఇందుకు స్థానిక, ప్రపంచ సమాజాల సంపన్నుల చురుకైన, ప్రేరేపణాత్మక తోడ్పాటు కూడా ఉండాలి.

35. ప్రతి దేశం ఆర్థిక సామరస్యీకరణకు తగిన రాజకీయ వ్యూహం రూపొందించు కొంటుంది. సంపన్నులకుండే శాసనాత్మక బాధ్యత ఏమంటే విలువైన పెట్టుబడిని అర్థాన్ని సామాజిక సామరస్యంలో పెట్టి పేదరిక నిర్మూలన చేయడమే. అంతకు ముందు సంపన్నులు ఈ విధంగా చేసి ఉండరు. ఒకవేళ చేసి ఉన్న స్వచ్ఛంద విరాళాలు, ప్రగతిశీలక పన్ను కట్టుబడికి చేసినవే. సంపదకు ఉండే అసమతౌల్య ప్రయోజనాలను నిర్మూలించలేము. ఇదొక శక్తివంతమైన ఆర్థిక స్పందన. కాబట్టి సామరస్యం హేతుబద్ధ విధానాన్ని కోరుకుంటుందే తప్ప ఆర్థిక వేతన సమాంతరతను కాదు. పేదరిక, సంపదల నష్టాలను శాసనాల ద్వారా నిర్మూలించలేము. తురీయ విధానాల ద్వారా తగ్గించాలి. ఏకకాలంలో చెడుపు తగ్గి గొప్పవరంగా మారి, అందరికీ న్యాయం అందాలి. ఈ రకమైన విధానంవల్ల సహేతుకమైన చరిత్ర ఏర్పడుతుంది. ఇది దేశాన్నిబట్టి, కాలాన్ని బట్టి - నెలకు, త్రైమాసానికి, ఏడాదికి మారి పోతుంటుంది. ఈ విధాన నిర్ధారణ స్తర పార్లమెంట్ల, పరిపాలనలకు అన్ని స్థాయిల్లో నిరంతర తపన అయితే ప్రజా పరీక్షకు, చర్చకు అంగీకారానికి లోబడి సాగాలి.

35ఎ) పూర్తి (అపరిమిత), అంతర్గత అధికారాలు ప్రజాస్వామ్యంలో పరిమితం. పూర్తి (అపరిమిత) అంతర్గత సంపన్నతలు సమాజ పరిమితం అవి సామాజిక సామరస్యానికి నిబద్ధం. పూర్తి (అపరిమిత) అధికారం ప్రజలను రాజకీయ బానిసలను చేసినట్టే పూర్తి (అపరిమిత) సంపన్నత ప్రజలను ఆర్థిక బానిసలను చేస్తుంది. రాజకీయ శిష్టులు రాజకీయ స్వేచ్ఛను నియంత్రిస్తే 'స్వేచ్ఛావిపణిని' ఆర్థిక విధానాలు నియంత్రిస్తాయి. ఈ విధానాలను ఆర్థిక శిష్టులు రూపొందిస్తారు. ఈ బంధనంలో

మూడు బిలియన్ల పేదరిక జనం ఉంటారు. (ప్రపంచ జనాభాలో సగంమందికి, రోజుకు రెండు డాలర్లు కూడా లభించవు) శ్రామిక పేదల పేదరిక వైపరీత్యం ఆర్థిక దాస్యానికి సూచిక. ఇందువలన ఆర్థిక ప్రపంచీకరణ మరింత తీవ్రతరమవుతుంది. ఆ విధంగా ప్రపంచీకరణ మానవజాతిలో సగం ఆర్థిక దాస్యంలో కూరుకుపోయేలా చేస్తోంది. ఆ విధంగా రాజకీయ స్వేచ్ఛ, పారిశ్రామిక విఫణి విధానాలు ఆర్థిక స్వేచ్ఛను అందించలేవు. పారిశ్రామిక ప్రాంతంలో ఉత్పత్తి ఆర్థిక దాస్యంస్థానే కొత్త సమాచార నాగరికత వస్తుంది. ఆర్థిక సంపన్నుల మీద పరిమితులుంటాయి. స్తరాల ఆర్థిక సామరస్యం మీద ఆధారపడే సామరస్య అంతర్ ఆధారాలు అంగీకారపూర్వకంగా స్థితమవుతాయి. పాత నాగరికతలో ఉండే (అసామరస్య ఆర్థిక విధానం) ఆర్థిక అసామరస్యత స్థానే ఆర్థికసామరస్యతను (సామరస్య విపణి విధానాన్ని) సుస్థిరపరుస్తుంది. సామాజిక అంశాలు, విలువలతో కూడిన సంస్థాగత ఆర్థిక విధానం అంతశ్చర్య వైవిధ్యకంగా చతుర్ముఖ సామాజిక చట్రంలో సామరస్య ఆర్థిక విధానం ఏర్పడుతుంది. ఉదాహరణకు ఫుకుయమ (1995), సెలిగ్మన్ (1997), ఎన్. లుమన్ (1998), జోస్తామ్స్కి (1999) మరియు జె. వెస్లేవ్ (2004) రచనలు చూడండి. (http://www.peacefromharmony.org/?cat=ru_c&key=60 రష్యన్ భాషలో).

36. స్తర దేశాల సృజన ద్వారా రాజకీయ శత్రుత్వం తొలగించడం, అధికార, అధికారేతరాలను వివిధ సామాజిక సమూహాలలో అధిగమించడం రాజకీయ సామరస్యీకరణ వ్యూహం, రాజకీయ సామరస్యీకరణకు అంతర్జాతీయంగా ప్రపంచ బ్యాంకు, డబ్ల్యూటిఓ, ఐఎమ్ఎఫ్, యూనెస్కో, యునిసెఫ్, ఇంకా ఇతర సంస్థలు, స్థానిక స్వయం యాజమాన్య సంస్థలు స్థానిక, జాతీయ స్థాయిల్లో స్తర అధికార నిర్మితులుగా సృజనకు వినియోగపడతాయి. ఈ సంస్థలను, స్తరవర్గ ఆసక్తులను సమప్రాతినిధ్యం కల్పించడం, వల్ల సామాజిక సామరస్యానికి ప్రపంచ రాజకీయాల్లో పరివర్తన పొందిన సంస్థలుగా వినియోగ పడతాయి. ఉదాహరణకు ఐక్యరాజ్య సమితిలో ప్రజాప్రతినిధి చేంబర్ ఏర్పరచాల్సిన అవసరం ఉంది (800 నుంచి 1600 వ్యక్తులతో) వీటిలో ప్రతి ప్రపంచస్తర వర్గం నుంచి ప్రతినిధ్యత్వం (200 నుంచి 400 వ్యక్తులతో) ఉండాలి. అంతేకాక సభ్యదేశాల నిష్పత్తి, ప్రాతినిధ్యం ఉండాలి. యుఎన్ ప్రజాప్రతినిధి సమాఖ్య ఏడాదికి రెండుసార్లు రెండునెలల పాటు సమావేశమయి (ప్రభుత్వేతర) ప్రముఖుల ఆలోచనలతో సామాజిక సామరస్యం కోసం ప్రపంచ రాజకీయ సంస్థల నిర్దేశాలను అంగీకరించి యుఎన్ సాధారణ అసెంబ్లీకి అంతర్జాతీయ చట్టంగా రాజకీయ పత్రాలు రూపొందించేందుకు ప్రతిపాదిస్తుంది.

36ఎ) పారిశ్రామికం నుంచి సామరస్య సమాజంగా స్థిత్యంతరదశలో కొనసాగేందుకు అంతర్జాతీయ సంస్థల్లో యుఎన్, యునెస్కో, యునిసెఫ్, ఇతరాలలో గుణాత్మక సంస్కరణలు

రావాలి. సామాజిక సామరస్య సమాజ స్థాపనకుగాను ఈ సంస్థలకు, సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం ఈ దిగువ తెలిపిన కొన్ని సూచనలిస్తోంది.

**యుఎన్ లక్ష్యం :** యుఎన్ సభ్యదేశాలు ప్రత్యేక సదస్సులో ఏటా సైన్య పరిమాణం కుదింపు, 2-2.5% సైనిక వ్యయం కుదింపు గురించి చర్చించారు. దీనివల్ల సైనిక / పారిశ్రామిక సంశ్లిష్టాలను పునర్మితి చేసేందుకు 40-50 సం॥రాల సమయం పడుతుంది. దీనివల్ల ఉత్పాదక సామర్థ్యాలను విద్య, ఆరోగ్యసేవలు, విజ్ఞానశాస్త్రం, అంతరిక్ష సమ్మేళనం, పరిసర సంరక్షణలకు ఉపయోగించవచ్చు. స్వేచ్ఛగా లభించే నిధులను విపరీత పేదరికాన్ని తొలగించేందుకు విశ్వవిద్యాలయాలను, ఆకాడమీలను స్థాపించేందుకు సామాజిక సామరస్యం అధ్యయనం చేసేందుకు మరల్చవచ్చు. బాలబాలికల ప్రాధాన్యతలకు, యువత, బాలబాలికల, యువ కుటుంబాల అభివృద్ధికి వినియోగించవచ్చు. సైన్యం పరిమాణం కుదింపు, ఆయుధాల ఖర్చు తగ్గింపు, కొత్త లక్ష్యాల నిర్దేశాలను శాంతి మంత్రిత్వ శాఖలు / విభాగాలు రూపొందించి అమలు చేయవచ్చు. ఇందుకు వివిధ దేశాల ప్రభుత్వాలు, యుఎన్ చర్యలు చేపట్టాలని పై సదస్సులో తీర్మానించాయి. జాతీయ సైన్యంతో పోల్చినప్పుడు యుఎన్ సైనిక సంఖ్య సంధికాలంలో సైనిక పోరాటాలను నిర్మూలించేందుకు, అంతర్జాతీయ క్రమ నిర్వహణకు తగినంత ఉండాలి. సైనిక పోరాటాన్ని, లేదా అంతరిక్ష విధ్వంసక బెదిరింపులను, మానవకారక ప్రమాదాలను, సహజ ప్రమాదాలను నివారించేందుకు తగినంత సంఖ్య యుఎన్ సైనిక సిబ్బందిని నియంత్రించుకోవాలి. సంపన్నుల యుద్ధాలు బంగారంతో, శాంతియుత్నాలు పేదలతో ముగుస్తున్నాయి. ప్రపంచనిరాయుధీకరణ వ్యవస్థ యుఎన్ పర్యవేక్షణలో 40-50 ఏళ్ళలో రూపొందవచ్చు.

**యునెస్కో లక్ష్యం :** సామరస్యాభివృద్ధి ప్రోత్సాహం, బాలబాలికలకు, యువతకు విద్య, సామరస్య శాంతి సంస్కృ తి ఏర్పాటు, సామరస్య నాగరికత సంస్కృతి యునెస్కో లక్ష్యం. యునెస్కో పర్యవేక్షణలో నిరంతరం (24 గంటలు) పనిచేసే టివిని, అంతర్జాతీయ ఉపగ్రహాన్ని సముచితంగా ఏర్పాటు చేసి, సామరస్యశాంతియుత సంస్కృతిని వ్యాపింపచేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ ఆలోచనను డా. మహ్మద్ షబేతా మరియు డా. అడ అహరోని ఇఫ్లాక్ (IFLAC) అధ్యక్షురాలు ఇచ్చారు.

**యూనిసెఫ్ లక్ష్యం :** బాలబాలికల హక్కుల యుఎన్ సదస్సులో బాలబాలికలకు ఓటుహక్కు కల్పించమని కోరింది. ఇందుకు ప్రతి సమాజంలోనూ బాలబాలికలకు ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలోని ప్రతి రాష్ట్రం, జాతీయశాసనం, చట్టం రూపొందించాలి.

36బి) సామాజిక సామరస్య ప్రపంచ విశ్వజనీన రాజకీయాల వ్యూహ కల్పన ద్వారా కొన్ని దేశాల సామ్రాజ్యవాద కోరికలను అధిగమించి, తీవ్రమైన పేదరికాన్ని తొలగించి, సైన్య ఆయుధాల ఖర్చు తగ్గించి, యుద్ధాలను, విధ్వంసాన్ని నిరోధించి, బాలబాలికల అవసరాలకు ప్రాధాన్యం కల్పించి, వారికి సామరస్య సమాజాల్లో జీవించేందుకు తయారుచేయించి, తీవ్రవాదాన్ని ఎదుర్కొనే తీరుతెన్నులను రూపొందించుకోవాలి. (http://www.peacefromharmony.org/?cat=ru_c&key=159 (రష్యన్ భాషలో)). ఆ విధంగా గీతాన్ని ప్రపంచ రాజకీయాల 'తీవ్రవాదాల మీద యుద్ధం అసంపూర్తిగా ముగిసిందని వదిలి, ప్రపంచ తీవ్రవాదాన్ని సామాజిక దృగ్విషయంగా పునాది శ్రమ చేయాలి.

37. సమాచార (సాంస్కృతిక) సామరస్యీకరణ వ్యూహం ద్వారా సంస్కృతి, సంస్కృతేతర, విద్య, అవిద్యల తీవ్రతలను అధిగమించాలి. సాంస్కృతిక, భాషాపరమైన, మత పరమైన శత్రుత్వాలను తొలగించాలి. ఇందుకు సామరస్యం, విశ్వాసం, సంస్కృతి భాష విశ్వజనీన విలువలను పెంచి ప్రపంచ ప్రమాణ విద్య, సామరస్య శాంతి సంస్కృతి, సామరస్య ప్రపంచ దృక్పథాలకు సంబంధించి వివిధ ప్రాజెక్టులకు ఆసక్తి కల్పించాలి. సామరస్య ప్రపంచ దృక్పధానికి మొదటి ఉదాహరణ చతుర్ముఖ ప్రపంచ దృక్పథం (చతుర్ముఖవాదం) (http://www.peacefromharmony.org/?cat=ru_c&key=86 (రష్యన్ భాషలో)) సామరస్య శాంతి సంస్కృతి ఉదాహరణగా సామరస్య యుగ క్యాలెండర్ (దిగువన సూచించింది) ను పేర్కొనవచ్చు. సాంస్కృతిక సామరస్యీకరణ సామరస్య సంస్కృతికి దారి తీస్తుంది. ఇది స్తరవర్గాలు, బాలబాలికల ప్రాధాన్యంగా ఏర్పడుతుంది. కొత్త సమాజంలో సంస్కృతి, సామరస్య స్ఫూర్తి ప్రసార మాధ్యమాల్లో చొచ్చుకొనిపోయి ప్రపంచవ్యాప్త ప్రచారాన్ని ఇస్తుంది. మతాలు సామరస్యీకరణ చెంది ప్రతి ఒక్కటీ ఆలయాలను విశ్వాస స్థావరాలుగా కాకుండా ప్రజలకు, దైవానికి మధ్య మానవ సామరస్యం భర్తీ చేసే స్థానాలుగా చేసేలా చేస్తాయి. అందరూ ఒకే ఆలయంలో ఐక్యతగా నిలవవచ్చు. వేర్వేరు విశ్వాసాలు కలిగిన వారూ కలిసిపోయేందుకు ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయి.

38. సామాజిక సామరస్యీకరణ వ్యూహం ద్వారా అసామరస్య తీవ్రతలను అహంకారవాదం (వ్యక్తిగత వాదం) పరహితత్వం (సామూహిక వాదం) దృఢనైతికత, అనైతికతలను అధిగమించాలి. బాలబాలికలకు ప్రాధాన్యం కల్పించి సామాజిక గుర్తింపు, శాసన పరమైన స్థిరత్వం కల్పించి సామాజిక శత్రుత్వం తొలగించాలి. ఈ ప్రాధాన్యం వల్ల సామాజిక సమూహాలన్నీ అత్యున్నతంగా సమీకరణ పొందుతాయి. బాలబాలికల సంక్షేమం ఉమ్మడి ఆసక్తిగా ప్రాధాన్యం కొనసాగి

జనాభాలోని అన్ని సమూహాలను ఏకం చేస్తాయి. పారిశ్రామిక నాగరికతలో క్షీణిస్తున్న పరిస్థితుల్లో నిరంతరం కొనసాగుతున్న బాలబాలికల స్థితి ప్రాధాన్యంవల్ల ఉపాత హోదాకు పెరుగుతుంది. ఇటీవలి సామాజిక శాస్త్రపరిశోధనలు పేర్కొన్నట్లుగా స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) పెరుగుదల అభివృద్ధి చెందిన దేశాల్లో పేదరికం పెరుగుదల, బాలబాలికల ఆరోగ్యం క్షీణతతో జతపడి ఉంది (డా. జియాంగ్‌హోంగ్ లీ, 2006, పశ్చిమ ఆస్ట్రేలియా) అన్న విషయం గమనించాలి. ప్రపంచ పారిశ్రామిక నాగరికతలో సామాజిక విజన్యీకరణకు రోగజనిత లక్షణాలకు ఇదొక ప్రధాన సూచికగా గుర్తించాలి బాలబాలికలకు ప్రాధాన్యం ఇవ్వడంవల్ల వలస సామాజిక రుగ్మతలను అధిగమించ వచ్చు. వలస వచ్చినవారు పని మొదలు పెట్టడానికి ముందు భాషను నేర్చుకొని, సంస్కృతి, శాంతి, సామరస్యాలను ఉచితంగా అలవరచుకోవాలి. మొదట వారి సంతానాన్ని స్వీకరించాలి. వలస సంతానం, యువతను సొంతవారిలా గమనించినప్పుడు సమాజంలో శాంతి సామరస్యాలతో కలిసి పోతారు. అప్పుడు విధ్వంసానికి పాల్పడరు.

39. బాలబాలికల ప్రాధాన్యం వల్ల సామాజిక శత్రుత్వ ఇతర మూలాలను, అహంకారవాద, పరహితత్వవాద తీవ్రతలను అధిగమించవచ్చు. బాలబాలికల ప్రాధాన్యం, సమానీకరణ, బాగోగుల స్థితి మెరుగు పరచడం, బాలబాలికలందరినీ అభివృద్ధి చేయడం వల్ల సామాజిక సామరస్యీకరణకు ప్రాతిపదిక ఏర్పడతుంది. తల్లి దండ్రుల శ్రమను మరీ ముఖ్యంగా తల్లి శ్రమను ఉత్పాదక, చెల్లింపు శ్రమగా గుర్తిస్తుంది. గర్భస్రావ నిరోధక చట్టాలను ఏర్పరిచేందుకు ఆర్థిక, రాజకీయ ప్రాతిపదిక కల్పిస్తుంది. మదర్ థెరిస్సా మాటల్లో చెప్పాలంటే 'బాలబాలికల పట్ల యుద్ధం, అమాయక శిశువులను ప్రత్యక్షంగా చంపడం తల్లే తననుతాను హత్య చేసుకొన్నట్లు', 'ప్రపంచంలో శాంతి, ప్రేమకారకులను మహత్తరంగా నాశనం చేయడమే' అన్నది. గర్భస్రావం, సామరస్యం అనేవి పరస్పర అసంగతాలు (http://www.peacefromharmony.org/?cat=en_c&key=241). సమాజంలో శిశు ప్రాధాన్యత వల్ల శిశువులందరూ ఉత్పన్నమయి, జన్మించగానే ప్రేమ, భద్రతలలో పెరిగే వాతావరణం ఏర్పడుతుంది. ఇదంతా తల్లిదండ్రులు శిశువులకు ఓటు హక్కు కల్పించడం వల్లే సాధ్యం. రష్యాలో 2004 లో చట్టం రూపొందించడానికి ప్రతిపాదించడం జరిగింది. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=211).

39 ఎ) ఏదేశానికైనా / ప్రాంతానికైనా ఫలవంతాన్ని పెంచే తగ్గించే సాధనంగా తల్లి దండ్రులిచ్చిన బాలబాలికల ఓటు హక్కు వినియోగపడుతుంది. తప్పని సరిగా ఇది పిల్లల జీవన నాణ్యతను పెంచుతుంది. భవిష్యత్తును మెరుగుపరుస్తుంది. సామరస్య సమాజ నిర్వహణకు సామాజిక పెట్టుబడిగా సమర్థ విలువను సమకూరుస్తుంది.

40. ప్రపంచ స్థాయిలో వివిధ దేశాల్లో తల్లి దండ్రులు సమకూర్చే బాలబాలికల ఓటు హక్కు చట్టం ప్రజా పురోగమనానికి సాధనం. ప్రతి దేశంలోని అన్ని భాగాల్లో ప్రపంచంలో శిశువులకు ప్రాధాన్యం కల్పించడం పౌరప్రపంచ ఉద్యమం. ఈ ఉద్యమానికి నాంది 2005 లో జరిగింది. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=116). సామాజిక సామరస్యానికి వ్యవస్థీకృత ఉద్యమం శిశుప్రాధాన్యతను సృజించటంతో ఉద్యమంగా ఆరంభమయింది. ఈ విత్తనం నుంచే సామాజిక సామరస్యం వృక్షంగా పెరుగుతుంది. సమాజానికి దోహదకారులు కాని సంప్రదాయ (పారిశ్రామిక) శిశు దృక్పథం నుంచి ఇది పెరగదు. శిశు ఓటుహక్కు గుర్తింపు అనేవే సమాజానికి వారందించిన ఉత్పాదక దోహదాలు. స్తర దేశసందర్భంలో స్తరవర్గాలు ప్రకటితంగా పారిశ్రామిక నాగరికతకు పత్రాలుగా పరివర్తితమవుతాయి. మానవహక్కు ప్రముఖ ప్రపంచ వ్యాప్తప్రకటన (1948), బాలబాలికల హక్కుల యుఎన్ సదస్సు (1989) సామాన్య నాగరికతలకు వాస్తవ సంస్థలను గుర్తించిన హక్కుల్లో - మానవహక్కుల్లో పెద్దవారి, చిన్నవారి (బాలబాలికల) హక్కుల అవినాభావ సంబంధాన్ని గుర్తించాయి.

## V. సైనిక బద్ధశాసన శాంతిసంస్కృతి నుంచి సామరస్య శాంతి సంస్కృతికి కొనసాగింపు

41. ప్రపంచ జనాభా సామరస్య స్తర వర్గాల ద్వారానే ప్రపంచవ్యాప్త సామరస్య నాగరికతను సృజించవచ్చు. ఈ వర్గాలు బహుధ్రువ క్రమంతో సముచిత నాగరికత సృజించిన తరవాత సంప్రదాయ సైనిక సూత్రం మీద నిర్మితికాని ఒకకొత్త సామరస్య శాంతి సంస్కృతిని 'శాంతి కావాలంటే యుద్ధానికి సిద్ధం' అన్నసూక్తి, ద్వారా కాకుండా 'శాంతి కావాలంటే సామరస్యం సృజించు' అన్న సూక్తి వాస్తవ శాంతి సూత్రం ద్వారా ఏర్పరుస్తుంది. ఆ స్థితిలో యుద్ధాలు ఉండవు, పేదరికం, శత్రుత్వం తొలగిపోతుంది. శాశ్వతంగా తొలగించరాని విశ్వశాంతి స్థిరమవుతుంది. దీనినే "సామరస్య శాంతి"గా నిర్వచించవచ్చు. ఇటువంటి శాంతి మానవత్వానికి అవసరమని (రోటర్‌డామ్) నెదర్లాండ్ దేశానికి చెందిన ఎరాస్మస్ తనరచనల్లో వ్యక్తంచేశాడు. జాన్ కెమెన్స్కీ, విలియమ్ పెన్, జీన్-జాక్వెస్ రూసో, ఇమాన్యుల్ కాంట్, సెయింట్-సైమన్, జోహన్ ఫిష్టే, జోహన్ హెర్డర్, వసిలీ మెలోనోవ్‌స్కీ, లియో టాల్‌స్టాయ్, బౌద్ధం మరియు కన్ఫ్యూషియనిజమ్, ఆల్‌బర్ట్ అయిన్‌స్టైన్, బెర్ట్రాండ్ రస్సెల్, మహాత్మా గాంధి, ఆల్‌బర్ట్ ష్వైట్జర్,

ఆర్క్‌బిషప్ డెస్మండ్ టూటు, దలై లామా, మదర్ థెరసా, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, ఆంద్రీ సఖారోవ్, నెల్సన్ మండేలా ఇతర గొప్ప మేథావులు ఇదే భావాన్ని వ్యక్తంచేశారు. సామరస్య శాంతి వల్లే మానవుల వాస్తవ శాంతి హక్కు స్థిరమవుతుంది. పోప్ జాన్ పాల్ II '20 వ శతాబ్ది రెండు చెడుపులు తొలగిపోగానే ప్రపంచ శాంతి లభిస్తుంది, అని అన్నారు. ఆ రెండు చెడుపులూ కమ్యూనిజం, పెట్టుబడి దారీవాదం. ఈ రెండూ ప్రజలను దోపిడీ చేస్తూనే ఉన్నాయి. సామాజిక సామరస్యమే అవినాశంగా సామరస్య శాంతిని జనింప చేస్తుంది.

42. స్తరాలు మాత్రమే సామరస్యంగా ఉంటాయి. స్తర వర్గాలు మాత్రమే సామరస్య సామాజిక నటులుగా ఉండి పారిశ్రామిక సైనిక సంస్కృతిని సామరస్య శాంతి సంస్కృతి వాస్తవానికి పరివర్తన చేయగలరు. శిష్టులకు యుద్ధాలు అవసరం. జనాభాకు శాంతి అవసరం. కాని జనాభాకు సామరస్య శాంతి స్థిరంగా స్తర సామరస్య వర్గాల ద్వారా లభిస్తుంది. స్తరదేశం, సామరస్య శాంతి సంస్కృతి స్థిరపడుతుంది. ఆచార్య అదా అహరోనీ (2001) సామరస్య శాంతి సంస్కృతి ఆలోచనకు పునాది వేశారు. శాంతి పరిశోధకురాలిగా, ప్రపంచ విఖ్యాత కవిగా, అంతర్జాతీయ సాహిత్య, శాంతి సంస్కృతి వేదిక (IFLAC) వ్యవస్థాపక అధ్యక్షులయ్యారు. ఈ సంస్కృతి మొదటి అంతర్జాతీయ ప్రాజెక్టు "సామరస్య యుగ క్యాలెండర్" (http://www.peacefromharmony.org?cat=ru_c&key=190). ఈ ప్రచురణ 2006లో 12 దేశాల్లో 12 భాషల్లో 27 మంది రచయితల రచనగా వెలువడింది. ప్రతి ఖండంలోని నగరాలలో, 100 విశ్వవిద్యాలయాల గ్రంథాలయాల్లో ఇది లభ్యం అవుతుంది. ఈ క్యాలెండర్‌లో ప్రముఖ తేదీలు అనుకూల సంఘటనలను గుర్తు చేసేవిగా ఉన్నాయి, 21 జూన్ 2006 ను మొదటి ప్రపంచ సామరస్య దినంగా ఉత్సవంగా గుర్తుచేస్తూ సామరస్య సమాచార నాగరికతలో కొత్తగా ప్రపంచ వ్యాప్తంగా సాధించిన విషయాలను తెలియజేస్తున్నాయి. (http://www.peacefromharmony.org/?cat=en_c&key=225).

43 స్తరవర్గాల సామరస్య శాంతి ప్రధానంగా వైమనస్య (సామాజిక) వర్గాల సైనిక శాంతితో, పోటీ ఆలోచనా విధానాలతో, పారిశ్రామిక, అంతకుమునుపు ఉన్న నాగరికతల వైరుధ్యమతాలతో విభేదిస్తుంది. శాంతితో వాగ్దానం ముడివడి ఉంటుంది. 'శాంతి కోరుకుంటే యుద్ధానికి సిద్ధం కండి' అన్నది నినాదం. (Si vis pacem, para bellum), నిరంతరం యుద్ధానికి సిద్ధమై శాంతికి అర్రులు చాచాల్సిందే. అటువంటి శాంతి, సైనిక శాంతిగానే చరిత్రలో దృశ్యమైంది. అంటే శాంతి యుద్ధానికి సహాయకంగా, సమన్వయంగా నిల్చింది. ఊహలు, అంగీకారం పూర్వసిద్ధంగా యుద్ధాన్ని కోరుకొనేవే. యుద్ధ స్థిత శాంతి శాశ్వత శాంతిని నిరోధించింది. ఇవి మతానుయాయి

భావనల్లో, పారమార్థిక చింతనల్లో జీవనానంతర ఊహలను, కలలను ప్రచారం చేశాయి. ఎన్నో సంస్కృతుల్లో వేల సంవత్సరాలపాటు నెలకొన్న శాంతి పోరాటం, చావుల ద్వారా వచ్చిందే. ఇటీవలి దశకాల్లో శాంతిని మానవ హక్కుగా భావించి, శాంతియుతంగా సాధించవచ్చని అన్నారు. ప్రపంచ మతాలను సామరస్యీకరించే అంతర్జాతీయ ఉద్యమాలు ఇటీవల వచ్చాయి. (http://www.cpwr.org/). శాంతి మంత్రిత్వశాఖలు / విభాగాలను ఏర్పరిచాయి. (http://www.thepeacealliance.org, www.peoplesinitiativefordepartmentsofpeace.org, http://www.peacefromharmony.org/?cat=en_c&key=229, http://www.peacefromharmony.org/?cat=en_c&key=239), అంతర్జాతీయ ద్వైభాషికతను ఇంగ్లీషు, ఎస్పరాంటోలను (http://www.peacefromharmony.org/?cat=ru_c&key=52). ప్రోత్సహించింది. యుఎన్ సామరస్య ఘంటారావాన్ని, ప్రపంచ సామరస్య సంస్థను బలపరిచింది (http://www.world-harmony-foundation.org, మరియు http://www.peacefromharmony.org/?cat=en_c&key=230). ఇవీ, ఇంకా కొన్ని ఆధునిక సంస్కృతి మొలకలుగా సామరస్య శాంతిగా 'పీస్ ఫ్రమ్ హార్మోని' అన్న వెబ్‌సైట్‌లో ప్రదర్శితాలు (http://www.peacefromharmony.org). ప్రతి ఖండంలోనూ పదుల నుంచి వేల సంఖ్యలో సమూహాలుగా సంస్థలుగా ఉండి సామరస్యాన్ని వ్యాపింప చేస్తున్నారు. వీటిలో విద్యా, మానసిక, సౌందర్య, విరామ, బాలబాలికల, యువ, స్వాస్థ్య సమూహాలున్నాయి.

43ఎ) ఐక్యరాజ్యసమితి స్థాపించిన శాంతి సంస్కృతి (http://www.peacefromharmony.org/?cat=en_c&key=4), ఆధునిక కాలంలో దురదృష్టవశాత్తూ వాస్తవశాంతిని నెలకొల్పలేకపోతోంది. యుఎన్ సూచించే సామరస్య శాంతి సంస్కృతిలో ఎనిమిది అంశాలున్నాయి. వాటిని జనాభాలోని స్తర వర్గాల సామాజిక ప్రాతిపదికతో ఏకీకృతం చేయాలి. ఈ సామాజిక కర్తలు ప్రకృతి సిద్ధంగా శాంతి స్థాపించి యుద్ధాలను నిర్మూలిస్తాయి. అవే అవినాశ కరమైన సామరస్య శాంతికి మూలంగా, శాశ్వత హామీగా నిలుస్తాయి.

44. మానవజాతి చరిత్రలో 2006 ఒక మరపురాని మలుపు. కొత్త సామరస్య యుగానికి ఆరంభానికి స్వాగతం పలుకుతోంది. యుద్ధం, హింస, పేదరికం, ఉగ్రవాదం, ఇతర సామాజిక రుగ్మతలను సవాలు చేస్తూ అనవసరమైనవిగా ప్రకటిస్తోంది. 2006లో రెండు గొప్ప ఘటనలు స్వతంత్రంగా జరిగాయి. సామరస్యం ఆధారంగా కొత్త యుగం శాంతికి తయారవుతున్నదని

సాంస్కృతిక మార్పిడి జరుగుతోందని ఈ ఘటనలు సూచిస్తున్నాయి. ఒక ఘటన సాంస్కృతికం **'సామరస్య యుగ క్యాలెండర్'**ను ఆవిష్కరించింది. మరొకటి రాజకీయ ఘటన: చైనా జాతీయ ఆశయంగా సామాజిక సామరస్యాన్ని ప్రకటించడంతో ఆచరణకు సాధ్యమని చాటడం. యథాలాపంగా జరిగిన ఈ రెండు సంఘటనలు - సాంస్కృతిక, రాజకీయ స్తరాలలో - స్వతంత్రంగా జరిగినవే అయినా ఒకే మూలానికి చెందినవి. ప్రాపంచిక శాంతి సంస్కృతికి నిర్మితికి సామాజిక సామరస్య సహజ క్రమ ఆవిర్భావం. ఆ విధంగా 2006 మానవజాతి చరిత్రలో కొత్త అధ్యాయాన్ని తెరిచిందనీ సామరస్య యుగాన్ని కొత్త మలుపు తిప్పిందనీ అక్కడి నుంచి వెనక్కు తిరిగవలసిన అవసరం లేదని చెప్పాలి.

## 44ఎ) సామరస్య సమాచార నాగరికత మౌలిక లక్షణాలు :

- సామరస్య నాగరికత తురీయ లక్ష్యంగా వ్యక్తుల సామరస్యాభివృద్ధి కల్పన.
- సామరస్య ప్రపంచ దృక్పథానికి సామరస్యాశయాలు.
- సంస్కృతి, మతంలో సామరస్య విలువకు కేంద్ర స్థానం కల్పన.
- సామరస్య విద్య, కుటుంబ, పాఠశాల, విశ్వ విద్యాలయం, సమాజం పరంగా బాలబాలికల అభివృద్ధిని కనబరచడం.
- సామరస్య ప్రజా స్వామ్య దేశం : సామరస్య వర్గాల మధ్య అధికారం, వనరులను సమంగా పంపిణీ చేయడం. హింసాయుధ విధానం నుంచి దేశం సామరస్య సాధనంగా సాగుతుంది. మెజారిటీ ఆధిపత్య విధానం నుంచి ప్రజాస్వామ్యం మారిపోయి మైనారిటీల ప్రోత్సాహంతో అంగీకారం, పారస్పరిక సంరక్షణను జనాభాలోని అన్ని సమూహాలకు అందిస్తుంది. పేదరిక తీవ్రతను, సంపద ఆధిక్యతను ముగిస్తుంది.
- సామరస్య వర్గాల ఆసక్తుల సమన్వయం కోసం సామరస్య బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ.
- తల్లి దండ్రుల ద్వారా బాలబాలికల ఓటు వ్యవస్థను ఏర్పరిచి సమాజంలో బాలబాలికలకు సామాజిక ప్రాధాన్యం కల్పించడం.
- సామరస్య ప్రపంచ విఫణి, ఆర్థిక విధానం - పేదరిక తీవ్రతలను, అధిక సంపదలను ముగించడం, కనిష్ఠంగా బాగుండే స్థితి అసమతూకంగా ఉండటం.

- దేశాల పూర్తి నిరాయుధీకరణ, సహజంగా లేదా మానవకారణ విపత్తులను, జగత్ విపత్తు నివారణకు కావలసిన సైన్యాన్ని, ఆయుధాలను యుఎన్ ఆధీనంలో ఉంచడం.
- భూమిమీద అవినాశకర సామరస్య శాంతిని, చిరకాలం నిలిచే విధంగా నెలకొల్పడం.
- అన్ని స్తరాల, అంతరాలను సంరక్షిస్తూ ఈ భూగ్రహ సంరక్షణను నిరంతరం విస్మరించకుండా ఉండటం.
- వేర్వేరు జాతుల, దేశాల, మతాల, సంస్కృతుల జనాభాను ప్రాపంచిక సామరస్య సముదాయంగా మానవజాతిని పరివర్తన చేయడం.
- సామరస్య ప్రపంచీకరణ, ప్రపంచ సామరస్యీకరణ; ప్రపంచీకరణ ప్రక్రియ ద్వారా సామరస్య న్యాయం చేయడం అందరికీ ఉమ్మడిగా మంచి చేయడం.
- సహన / నిరంతర శాంతియుత మానవజాతి అభివృద్ధి సామరస్య విలోమంకాని గుణాన్ని సంతరించు కొంటుంది.

## VI. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రంలో కొత్త దృక్పథాలు

45. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం అనేది రాజకీయ పత్రం. అందరికీ, రాజకీయ పార్టీలకు, ప్రపంచ దేశాలకు సవాలుగా నిలిచి రాజకీయ నిబద్ధతను కోరుతుంది. చైనా పీపుల్స్ రిపబ్లిక్ జాతీయ ప్రాధాన్యంగా, నిర్దేశంగా సామాజిక సామరస్యాన్ని ఎన్నుకొన్నట్టుగా ఉంటుంది. ప్రపంచ సామరస్యం కోసం ప్రధానంగా సామాజిక సామరస్యాన్ని ప్రపంచ వ్యూహ ప్రాతిపదికగా భావించాలి. దాని ద్వారా సామాజిక ఆర్థికాభివృద్ధి, నిరంతరతను అన్ని దేశాలకు అందించాలి.

46. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం కేవలం రాజకీయ పత్రం కాదు. విద్యా పత్రం కూడా. ప్రజలకు మరీ ప్రాథమికంగా యువతకు కొత్త విలువలను ప్రాధాన్యాలను సామాజిక, వ్యక్తిగత సామరస్యానికి కావలసిన వ్యక్తిగత నిబద్ధతకు అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుంది.

47. ఈ సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం కేవలం రాజకీయ, విద్యా పత్రమే కాదు. మానవత్వ పత్రం కూడా. కొత్త మానవత్వానికి పునాదిని సృజించే పత్రం. కొత్త, సామరస్య మానవ జననాన్ని ప్రకటిస్తుంది. హోమోహార్మోనిస్‌కు జననమిస్తుంది. సామరస్యమే పారమార్థికతగా మారుతుంది.

జీవన విధానమవుతుంది. తనకు, ప్రపంచ విధానానికి కొలమానమవుతుంది. మానవుడి నుంచి (హోమోసేపియన్) ఆర్థిక మానవుడిగా (హోమోఫేబర్) ఆ తరువాత సామరస్య మానవుడిగా (హోమోహార్మోనిస్) చారిత్రకంగా మారేందుకు అవసరమూ, సహజమూ అయిన పత్రం. దీని ఆరంభం 21 వ శతాబ్దంలోనే జరిగింది.

48. ఈ పత్రం రాజకీయ, విద్యా, మానవ పత్రమే కాదు నైతిక, సాంస్కృతి పారమార్థిక పత్రం కూడా. మానవ, వ్యక్తుల ప్రపంచ స్తరాల సామరస్యం నుంచి ప్రపంచంలో శిశు / బాలబాలికల ప్రాధాన్యం పెరిగి కొత్త ప్రపంచ నైతికతలు జనిస్తాయి. స్వర్ణ నియమం లేదా నైతిక బద్ధత ఆధారంగా అన్ని ప్రపంచ మతాలకు తెలిసిన సామరస్య నైతికత జనిస్తుంది. స్తరసామాజిక నిర్మితి ద్వారా అవసరమైన సామాజిక వ్యక్తిగత స్థితిగతులు జనిస్తాయి. దీని ద్వారా నైతిక బద్ధత పరివర్తన చెంది దైనందిన దృక్పథాల వాస్తవికత ఏర్పడుతుంది. ఇలా జరగాలని గతంలో కల గన్నాం. ప్రపంచ సామరస్య సమాచార నాగరికతకు సామరస్యమే సంస్కృతి చిహ్నం. అత్యధిక నైతిక సమ్మేళన విలువ - శాంతి, ప్రేమ, విశ్వాసం, ఆశ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం భ్రాతృత్వ గౌరవం, మర్యాద, మానవజాతి పట్లమన్నన మొ॥ ఇందులో అన్నీ అనుకూల విలువలే ఉంటాయి. అన్ని రూపాల్లో సామరస్యమే సంతోషం. సంతోషమే సామరస్యం. శరీరం, ఆత్మల సామరస్యం, వ్యక్తి, సమాజంలో ఉండే నాలుగు స్తరాల సామరస్యం, వ్యక్తి సామరస్యం ప్రకృతి, మనిషి స్త్రీపట్ల, తల్లి దండ్రులు సంతానం పట్ల, శాస్త్రం కళల పట్ల ప్రదర్శించడం మొ॥.

49. సామాజిక సామరస్యం అనేది మర్యాద, అవగాహన విలువల నుంచి విడదీయలేనివి. కృతజ్ఞత, కనికరం ఒకరిపట్ల ఒకరు చూపడం, సహనం, మంచితనం, రాజీ, క్షమ, మాటకారితనం, ఓదార్పు మొ॥ విలువలను విడదీయలేము. స్తర వర్గాల చట్రంలో మానవులు పరస్పరం ప్రేమ ప్రదర్శించగలరు. ఈ చట్రంలోనే ప్రజలు సమంగా ఉండి, భాతృత్వ భావనలో మెసలుతారు. స్తర వర్గాల సామరస్యం వారి సంతానం పట్ల ప్రేమను ఇతరులకు మలుస్తుంది. రాజకీయ శక్తిగా మార్చి అంగీకారాన్ని అహింసా మార్గంలో సాధిస్తుంది. ఇటువంటి పరివర్తనను మహాత్మాగాంధీ, రెవరెండ్ మార్టిన్ లూథర్ కింగ్ ప్రవచించారు. బాలబాలికల యెడల ప్రేమ మాధ్యమం స్తర వర్గాల మధ్య పారస్పరికంగా ప్రేమ పెంచుతుంది. ఈ ప్రేమ నిర్ద్వంద్వంగా మౌలికంగా నిలుస్తుంది. మర్యాద, అంగీకారం ఈ వర్గాలలో ప్రేమ భరితంగా ఉంటుంది. స్తర వర్గాలను జనాభాలో శక్తివంతమైన సామాజిక పునాది నెలకొల్పుతుంది. స్తరాల, స్తరవర్గాల సామరస్య స్థితిలో బేషరతు ప్రేమ, శాశ్వత శాంతి జనించి గుణాత్మకమైన కొత్త ప్రపంచ సామరస్య నైతికత, ప్రేమ, శాంతి స్థిరపడతుంది. దీన్నే స్వర్ణ నియమం అన్నారు. మిమ్మల్ని మీరు ప్రేమించుకొంటున్నట్లు మీ

పొరుగు వారిని ప్రేమించండి అన్నది (అబ్దుర్రహమాన్ జామి) 'శత్రుత్వంతో మిమ్మల్ని మీరు అలంకరించు కోవద్దు' అన్నది సూక్తిలో భాగమే. అన్ని పాపరూపాలయిన చోరత్వం, అసత్యాలను, అసూయ, హత్యలను విసర్జించాలి. శత్రుత్వానికి మంచి విరుగుడు సామాజిక సామరస్యం. దాని ద్వారా స్నేహితులయి శత్రుత్వాన్ని అంగీకారంలోకి పరివర్తన చేయాలి.

## VII. బహుళ సంస్కృతి వెబ్‌సైట్ "సామరస్యం నుంచి శాంతి" సామరస్య ప్రాథమిక హక్కుల పత్రానికిది మండుతున్న కొలిమి

50. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం అంతర్జాతీయంగా, బహుళ సంస్కృతి వెబ్‌సైట్ లోనే జనించాలి. 'సామాజిక సామరస్యం నుంచి శాంతికి కొత్త సంస్కృతి, బాలబాలికల ప్రాధాన్యం (సంక్షిప్తంగా : సామరస్యంనుంచి శాంతి). రెండేళ్ళపాటు 200 రచయితలను ప్రపంచంలో 33 దేశాలనుంచి ఏకంచేసింది. 15 భాషల్లో ప్రచురితమయింది. ప్రపంచ వ్యాప్తంగా సామరస్య మానవుల ఆలోచనలను సేకరిస్తోంది. ఈ సైట్ వారి పారమార్థిక చింతనల వల్ల మండుతున్న కొలిమిలా తయారయింది. వీటి నుంచే సామరస్యం గురించి కొత్త ప్రాజెక్టులు, సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం రూపుదిద్దుకొంది. దాంట్లో కొత్త ప్రపంచ సామరస్య సముదాయం జన్మించింది. ఈ సైట్‌లో సామరస్య సాధనలను ఉంచారు. ఈ సైట్‌లోనే సామాజిక సామరస్యం గురించి, బాలబాలికల ప్రాధాన్యం గురించి కొత్త ఆలోచనలు రూపుదిద్దుకొన్నాయి. ఇదొక బహుళ సంస్కృతి వనరుగా ఉండి కొత్త, నైపుణ్య సాధనలకు జన్మనిచ్చి, సామాజిక సామరస్యానికి విఖ్యాత వ్యక్తులను, నాయకులను అందించింది. అందరినీ పేర్కొనలేం. ఆసైట్ నుంచి 20 దేశాలకు సంబంధించి 60 మంది రచయితలను మాత్రమే ఇక్కడ పేర్కొంటున్నాం:

ప్రొ॥ అడ అహరోని (Prof. Ada Aharoni) (ఇజ్రాయిల్, ఫ్రాన్స్) : సామరస్య శాంతి సంస్కృతికి మార్గదర్శకమైన ఆలోచన.

తల్‌గట్ అక్బషెవ్ (Talgat Akbashev) (రష్యా) : ప్రపంచ పౌరులందరికీ సామరస్య విద్య గ్రహవ్యవస్థ.

లుసీ ఆల్ఫారోవా (Lucy Alferova) (రష్యా) : చెల్యాబిన్స్క్ జిమ్నాయిజమ్‌లో శాంతి, సామరస్య ప్రదర్శనశాల.

డా॥ మరియా క్రిస్టినా అజ్కోనా (Dr. Maria Cristina Azcona) (అర్జెంటినా) : శాంతికి ప్రత్యక్షమార్గంగా ద్వై భాషికత.

ప్రొ॥ రైమన్ బచికా (Prof. Reimon Bachika) (జపాన్) : మత సామరస్యం-భిన్నత్వంలో ఏకత్వం : విశిష్టప్రతీక ప్రాతినిధ్యాలకు సంబంధించిన ఉమ్మడి విలువలు.

ప్రొ॥ అమర్ బన్ని (Prof. Ammar Banni) (ఆల్జేరియా) : ప్రపంచంలో మొగ్గలుగా ఉన్న, పెరిగే బాలబాలికలకు ఉపయోగించే సామరస్యం.

డయానా బాస్టర్‌ఫీల్డ్ (Diana Basterfield) (యూకె), యుమీ కీకుచి (Yumi Kikuchi) (జపాన్), సాల్ ఆర్బెస్ (Saul Arbess) (కెనడా), పీటర్ పీ. లుక్వియా (Peter P. Lukwiya) (యుగాండ), డాట్ మేవర్ (Dot Maver) (అమెరికా), బియన్కా పేస్ (Biannca Pace) (ఆస్ట్రేలియా) : శాంతి విభాగాలకు / మంత్రిత్వశాఖలకు పాపంచిక సంబంధాలు.

హెరాల్డ్ డబ్ల్యూ. బెకర్ (Harold W. Becke.r) (అమెరికా) : బేషరతు ప్రేమ ద్వారా ప్రపంచ ఐక్యత ఆలోచన.

డా॥ టి. అశోక్ చక్రవర్తి ((Dr. T. Ashok Chakravarthy) (ఇండియా) : విశ్వ సౌభాతృత్వం, ప్రపంచశాంతి.

డా॥ రెనాటో కోర్సెటి (Dr. Renato Corsetti) (ఇటలీ) : ఎస్పరాంటో తటస్థ అంతర్జాతీయ భాష అందరికీ సమానం.

గై క్రెకీ (Guy Crequie) (ఫ్రాన్స్) : కొత్త తరాలకు యుఎన్ సంస్కరణ, సృజనాత్మక విలువల శిక్షణ.

రోసా డాల్మిగ్లియో (Rosa Dalmiglio) (ఇటలీ) : పశ్చిమాన నిర్వాహకంగా చైనా సామరస్య ఆలోచనలు.

డా॥ మార్తా రాస్ డివిట్ (Dr. Martha Ross DeWitt) (అమెరాకా) : సామాజిక, సామాజిక స్థిత్యంతరం పరివర్తన సిద్ధాంతాలు.

డా॥ మోనా గమాల్-ఇల్ డినా (Dr. Mona Gamal-El Dina) (ఫ్రాన్స్) : సామరస్య శాంతి కోసం కళ, కవిత్వం.

ప్రొ॥ లియో డిస్కిన్ (Prof. Lia Diskin) (బ్రెజిల్) : బ్రెజిల్‌లో శాంతి సంస్కృతికి బహుకేంద్రక పార్లమెంటరీమండలి.

డా॥ స్టెఫెన్ గిల్ (Dr. Stephen Gill) (కెనడా) : శాంతి సాధనకు శాంతే మార్గం.

మిచ్ గోల్డ్ (Mitch God) (అమెరికా) : భూమేమన సాధారణ గృహం.

నినా గోన్చరోవా (Nina Goncharova) (రష్యా) : సామరస్యానికి మూలం ఉత్సవగుణం.

కారొల్ హిల్టనర్ (Carol Hiltner) (అమెరికా) : ప్రపంచానికే కాంతివనరు గోల్డెన్ ఆల్టాయ్ శిఖరాలు.

మిచేయిల్ హాల్మ్‌బోయి (Michael Holmboe) (నార్వే) : యుద్ధంలో జయించవచ్చు, శాంతిని ఆక్రమించవచ్చా? నియమాలకు నియమం శాశ్వత సామరస్యం.

తకిస్ లోనిడెస్ (Takis Ioannides) (గ్రీస్) : ఆత్మసామరస్యం, విద్య వల్లే సమస్యలు పరిష్కారం అవుతాయి.

తతోమిర్ ఐయాన్-మారియస్ (Tatomir Ion-Mauris) (రొమానియా) : సామరస్య కాంతి మానవజాతికి వెలుగునిస్తుంది.

ఇవాన్ ఇవనోవ్ (Ivan Ivanov) (రష్యా) : పారిశ్రామిక సంకటనాగరికతకు సామాజిక సామరస్యం ప్రత్యామ్నాయం.

ప్రొ॥ డిమిట్రి ఐవషిన్‌సోవ్ (Prof. Dimity Ivashintsov) (రష్యా) : సామరస్యానికి సంస్కృతుల సృజనాత్మకత, భిన్నత్వం అవసరం.

జాన్ జకోబ్సన్ (Jan Jacobsen) (నార్వే) : ప్రపంచ నిరాయుధీకరణ దినం, ప్రపంచ నిరాయుధీకరణకు పిలుపు.

ప్రొ॥ అబ్రాం జస్‌ఫిన్ (Prof. Abram Jusfin) (రష్యా) : సామరస్య, అసామరస్య అంతశ్చర్య.

వ్లాదిమీర్ కెవ్‌టోరిన్ (Vladimir Kavtorin) (రష్యా) : బాలబాలికల ఓటుహక్కు, ప్రాధాన్యం.

మాక్జిన్ కజకోవ (Maxim Kazakov) (రష్యా) : ప్రపంచ సామరస్య ధృక్పథ ఆలోచన ఆవశ్యకత.

కాస్టస్ కాన్‌స్టాన్‌టినిడిస్ (Kostas Konstantinidis) (గ్రీస్): పారిశ్రామిక సమాజంలో అసామరస్య ప్రపంచీకరణ.

మిక్‌హైల్ లెబెడెన్‌స్కై (Mikhail Lebedinsky) (రష్యా) : 'చతుష్పథం' (టెట్రాటం) చతుర్ధృక్పథ తత్త్వం.

డా॥ ఎవలిన్ లిండ్‌నర్ (Dr. Evelin Lindner) (వరల్డ్ సిటిజన్) : తలవంపులను దాటుకొని రావడం, సమానమైన గౌరవం.

డా॥ రాస్ లార్డ్ (Dr. Rose Lord) (అమెరికా) : మాతృమూర్తులే శాంతి కారకులు.

జాన్ మెక్కోనెల్ (John McConnell) (అమెరికా) : ప్రపంచ సంరక్షణ, భూమి కోసం ట్రస్టీ.

ప్రొ॥ చార్లెస్ మెర్సికా (Prof. Charles Mercieca) (అమెరికా) : శాంతి, సామరస్య సంస్కృతికి పలు ఆలోచనల విశ్లేషణ.

ట్రీవర్ ఓస్‌బార్న్ (Trevor Osborn) (ఆస్ట్రేలియా) : ప్రపంచ సామరస్య యంత్రాంగం.

ప్రొ॥ తెరెన్స్ పాప్ (Prof. Terrence Paupp) (అమెరికా) : సామ్రాజ్యాల పతనం కొత్త ప్రపంచ సముదాయ జననం.

డా॥ బెర్నార్డ్ ఫిలిప్స్ (Dr. Bernerd Phillips) (అమెరికా) : అంతశ్చర్య ప్రాపంచిక దృక్పథం ద్వారా విశ్వ సామరస్యం.

సుసన రోబర్ట్స్ (Susana Roberts) (అర్జెంటీనా) : బాలలందరికీ బాలలహక్కులు.

డా॥ మైత్రేయి బర్ధన్ రాయ్ (Dr. Maitreyee Bardhan Roy) (ఇండియా) : అశక్తులైన బాలబాలికల సంరక్షణ.

డా॥ సుబీర్ బర్ధన్ రాయ్ (Dr. Subir Bardhan Roy) (ఇండియా) : శాంతి, ఆహారం సమస్య.

డా॥ బెర్నార్డ్ స్కాట్ (Dr. Bernard Scott) (ఇంగ్లాండ్) : సామాజిక సామరస్య సమాచార నియంత్రణ యంత్రాధ్యయన స్తరాలు.

డా॥ లియో సెమష్కో (Dr. Leo Semashko) (రష్యా) : సామరస్యానికి పూర్వ నియమంగా ప్రపంచంలో బాలబాలికలకు ప్రాధాన్యం.

అంద్రీవ్ సెమష్కో (Andrei Semashko) (రష్యా) : సామరస్యమే సౌఖ్యం, సౌఖ్యమే సామరస్యం.

ఐగర్ షడ్కన్ (Igor Shadkhan) (రష్యా) : బొమ్మలు అమ్మమ్మలు, తాతయ్యలు బాలబాలికల కోసం సామరస్యం కోసం.

ప్రొ॥ రుడాల్ఫ్ సైబర్ట్ (Prof. Rudolf Siebert) (అమెరికా) : స్వర్ణ నియమప్రాతిపదికన మతాల సామరస్వీకరణ.

డా॥ ఎహెడ స్టోలొవ్ (Dr. Yehuda Stolov) (ఇజ్రాయిల్) : సంస్కృతి, విద్య ద్వారా ఆరబ్-ఇజ్రాయిల్ సామరస్య మొలకలు / అంకురాలు.

డేవిడ్ స్ట్రింగర్ (David Stringer) (ఇంగ్లాండ్) : శాంతి, సామరస్య వ్యాప్తవిశ్వం.

టెటియోనా సెలుటీనా (Tatiana Tselutina) (రష్యా) : ప్రపంచ బాలబాలికల విశ్వభావప్రసారం.

ప్రొ॥ గ్రిజోరి తౌల్చిన్స్కి (Prof. Grigory Toulchinsky) (రష్యా) : సామాజిక సామరస్యానికి బాల బాలికల ఓటుహక్కు నియమం.

అలెగ్జాండర్ వర్బిట్స్కి (Alexander Verbitsky) (యుక్రైన్) : భూమిమీద శాంతి సామరస్యానికి బాలబాలికలే వనరులు.

సెట్లానా వెట్రోవ (Svetlana Vetrova) (రష్యా) : విద్యాభ్యాస-మునుపు బాలబాలికలలో సామరస్యం పెంపొందించడం.

క్లాడ్ వెజౌవ్ (Claude Veziau) (కెనడా) : సంగీతం ద్వారా సామరస్య సృజన.

ప్రొ॥ రీనా వాడ్లోవ్ (Prof. Rene Wadlow) (ఫ్రాన్స్) : మానవహక్కులు; తీవ్రపేదరికం, కరువు తొలగింపు.

రాబర్ట్ ఎమ్. వెయిర్ (Robert M. Weir) (అమెరికా) : అమెరికా శాంతి, అహింస విభాగంలో ఉద్యమం నెలకొల్పడానికి పాల్గొనడం.

ప్రొ॥ జియాంగ్ యైమిన్ (Prof. Jiang Yimin) (చైనా) : పలు మిలియన్ల చైనా సంస్కృతికి సామరస్యమే కేంద్రకం.

51. ఇవి, ఇంకా ఇతర ఆలోచనలు సామాజిక సామరస్యం గురించి మా వెబ్‌సైట్‌లో ఉన్నాయి. (http://www.peacefromharmony.org), వాటిలో ఉన్నవి అధిక భాగం చర్చించదగ్గవి. 2006 మొదటి సగభాగంలో అనుకూల మేదో ఇంధనం ఈ మండుతున్న కొలిమిలో కరిగి మొదటి ప్రపంచ విశిష్ట సామరస్య శాంతి సంస్కృతి ప్రాజెక్టు రూపుదిద్దుకొంది. అదే **'సామరస్య యుగ క్యాలెండర్'**. 2006 చివరికి సమాచార ఇంధనంలో సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం వెలువడింది. అత్యధిక పారమార్థిక సంకలనంగా రూపుదిద్దుకొన్న ఆలోచనలు సంశ్లేషణ చెందాయి. బహుళ సంస్కృతి భిన్నత్వం వల్ల ఈ పత్రంలో సామరస్య ఐక్యత సిద్ధించింది. దీనికి చతుర్ముఖ సామాజిక సిద్ధాంతంగా దృఢమైన సంస్కృతీ ప్రవచనంగా, ఆశయాత్మక హేతువుతో సంపూర్ణంగా దోహదం చేసింది.

## VIII. ఉపసంహారం

52. సామాజిక సామరస్యంలో జీవించడం అంటే ఈ నాడు ప్రపంచంలో ఉన్న వాటిని అన్నింటిని అంగీకరించడం కాదు. సామాజిక అసామరస్యానికి అనుకూల ప్రత్యామ్నాయం సామాజిక సామరస్యం. రాజ్యాలకు, హింస, ఆయుధాల ఏర్పాటు, ఇతర ఆటంకాలకు, నిరంకుశత్వానికి

సామరస్యానికి సరిపడదు. అవి ప్రకృతిలో అసామరస్యాన్ని కలగజేస్తాయి. ఈ సందర్భంగా సామరస్య ప్రాథమిక హక్కుల పత్రాన్ని భూమి మీద ఉండే ప్రతి మనిషికి అందేలా చేయాలి. వారు నవీన పారిశ్రామిక నాగరికతలోని వినాశకర ధోరణులకు అనుకూల ప్రత్యామ్నాయాలు సూచించే వారు కావాలి. ప్రజలను ఇది రెండు వైమరస్య శిభిరాలుగా విడదీయదు. నిర్వచన పరంగా సామరస్య పక్షాలలో వైమరస్యం కలిగించదు. స్తర వర్గాలకు, పక్షాలకు సచేతనంగా ప్రజలు జతపడటం వల్ల వ్యతిరేక ఆసక్తులకు అవకాశం కల్పించి సమూహాలు సమన్వయంతో శాంతియుతంగా చర్చించేందుకు అవకాశం కలిగిస్తుంది. మృతమయ్యే నాగరికతలో కొత్త దానికి చట్రం కల్పించి సామరస్య నాగరికతతో శాంతియుతంగా స్థిరంగా ఉండవచ్చని సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం నిర్దేశిస్తోంది. కాబట్టి ఈ పత్రం పరిమితంగా ప్రచారమయినా భవిష్యత్తు నాగరికత దృష్ట్యా, భవిష్యత్తు తరాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈనాడు మటుకు మానవజాతిలో కొంతమందే పాల్గొని ఉంటున్నట్లుగా కనిపించవచ్చు.

53. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం విభేదించదు. తెలిసిన భూమిని వేదిక 2000 (http://www.earthcharter.org), ప్రధానంగా పరిసర అవగాహన కలిగిన దానికి అదనంగా సహాయకారిగా ఉంటుంది. ప్రధానంగా మానవ హక్కుల విశ్వవ్యాప్త ప్రకటన (1948), బాలబాలికల హక్కుల యుఎన్ సదస్సు(1989) ఇతర అంతర్జాతీయ మానవ పత్రాలను అనుబంధ సమాచారాన్నిస్తుంది. పత్రాల పరస్పర మెరుగుదల అంచనా కోసం సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం ప్రాధాన్యం వహిస్తుంది. దాని ద్వారానే పోల్చాల్సి ఉంటుంది.

54. సామాజిక సామరస్యం, సంస్కృతికి అత్యధిక పెట్టుబడులు, వనరులు అవసరం. మొదట పేదరికాన్ని నిర్మూలించాలి. ఆ తరువాత ప్రపంచ దేశాల్లో అంతర్జాతీయ, అంతర్ అంగీకార విశ్వవిద్యాలయం లేదా సామాజిక సామరస్య, సామరస్య శాంతి సంస్కృతి సంస్థను ఏర్పాటు చేయాలి. ఈ సంస్థ ద్వారా అవసరమైన ఉపాధ్యాయులు, వైద్యులు, సమాజసేవకులు, న్యాయ వాదులు, సమాజ వేత్తలు, నిర్వాహకులు, దౌత్యవేత్తలు మొ॥ వారు సిబ్బందిగా ప్రపంచ ఉద్యమాలకు తయారవుతారు. బాలబాలికల ప్రాధాన్యం, సామాజిక సామరస్యం ఏర్పాటు ఉద్యమాల్లో పాల్గొంటారు. దేశంలోని పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో సామరస్య శాంతి సంస్కృతిని ప్రోత్సహిస్తారు. మొదట సామరస్య సంస్థ / అకాడమిని ఏర్పరచాలి. ఉదాహరణకు రష్యాలోని సెయింట్ పీటర్ బర్గ్ లేదా చైనాలోని బీజింగ్ లేదా స్విట్జర్లాండ్‌లోని జెనీవాలలో లేదా అధికారులు సహాయం అందించే ఏ ఇతర స్థానంలోనైనా స్థాపించాలి.

55. అన్ని దేశాల ప్రజలకు, ప్రభుత్వానికి, ప్రసారమాధ్యమాలకు, రాజకీయ, మత, సాంస్కృతిక, వ్యాపార వర్గాల వారికి ఈ పత్రంలోని అంశాలు ఉద్దేశించినవి. కాబట్టి అందరూ బలపరిచి ప్రపంచ వ్యాప్తంగా పంపిణీ చేసి ప్రచారం కల్పించాలి. ప్రతి దేశంలో ఉన్న సామరస్య సంస్థలకు చేయూత నివ్వాలి.

56. సజాతి మేధావుల సూచనలకు ఈ పత్రంలో స్థానం కల్పించవచ్చు. రచయితలు చర్చించుకొని శాస్త్రీయ భావాలకు సవరణలకు స్థానం కల్పించవచ్చు. దీన్ని ఎప్పటికప్పుడు సరిచూసి క్రమంతప్పక పునరుద్ధరిస్తారు. ఆ విధంగా సృజనాత్మకతను జోడిస్తారు. ఈ పత్రంలో ఛాందస్వభావాలకు చోటు లేదు. ప్రస్తుత రూపంలో ఇది సంపూర్ణమని, పూర్తి విలువ ఉందని భావించడం లేదు.

57. 21 వ శతాబ్ది మానవ సమాజ పరిణామ పరివర్తనకు ప్రపంచ సామరస్య సమాచార నాగరికతకు కీలకం. ప్రస్తుత సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం విశిష్ట తత్త్వం. ప్రాపంచిక సదాశయం. సామాజిక శాస్త్ర భావనలతో వ్యక్తం చేసిన స్తరవర్గాల సమాజ క్రమ సామాజిక సామరస్య భావన రూపం.

*లియో ఎమ్. సెమాష్కో పి.హెచ్.డి.*
సామాజిక తత్త్వవేత్త, సమాజ శాస్త్రజ్ఞుడు, ఐ.ఎస్.ఎ. సభ్యుడు, సంచాలకులు, వ్యూహాస్తర (చతుర్ముఖ సామాజిక) పరిశోధన ప్రజాసంస్థ "చతుర్ముఖ స్తరం";
సంచాలకులు, రష్యా IFLAC
'పీస్‌ఫ్రమ్‌హార్మొని' అంతర్జాతీయ వెబ్‌సైట్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు,
(http://www.peacefromharmony.org) 150 పైగా శాస్త్ర గ్రంథాలు, సంకలనాలు, 11 గ్రంథాలు రాసిన రచయిత.
**చిరునామా :** 7/4-42 హోషిమిన్ వీధి, సెయింట్ పీటర్స్‌బర్గ్ 194356, రష్యా.
టెలి : 7 (812) 513-3863
ఈ మెయిల్ : leo44442006@yandex.ru
ఈ పత్రం మొదట 21 డిసెంబర్ 2006 లో ప్రచురితం.
ఏప్రియల్ 2007 ముద్రణ.

## సంగ్రహం :

సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం మొట్టమొదటి సైద్ధాంతిక, సామాజిక / తాత్త్విక దృక్పథం. 21వ శతాబ్దపు ప్రపంచ వ్యాప్త సామరస్య సమాచార నాగరికతకు వాస్తవరూపం. పారిశ్రామిక సంకట నాగరికతలో జనించి దాని స్థానే ఈ నాగరికత ప్రవేశిస్తుంది. ఈ పత్రం శాస్త్రీయంగా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న నాగరికత స్థిత్యంతరాన్ని వివరిస్తుంది. చైనా దేశంలో 2006 లో "సామాజిక సామరస్య సమాజనిర్మాణం" తో ఇది మొదలయింది. కొత్త చరిత్రను సృష్టించేందుకు ప్రపంచ శాంతికిది పరిపక్వదశగా ఉండి, మానవజాతి చరిత్రలో నిరంతర యుద్ధాలకు విరామం కల్పించే కొత్తమలుపు. సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం సామరస్య నాగరికత ఉండాలన్న అనివార్యతను, స్థిత్యంతరాన్ని సూచిస్తుంది. అనాగరికత సాధించే మార్గాలను ఆధునిక సామాజిక ఆర్థిక విధానాలను - పెట్టుబడిదారి వాదం, సామాజిక వాదం, వాటి సమ్మిశ్ర రూపాలను సుగమం చేస్తుంది. కొత్త నాగరికత ఉండే సామరస్య సమాజానికి నిర్మాణాత్మక ప్రత్యామ్నాయం సామరస్య ప్రాథమిక హక్కుల పత్రం మౌలికంగా బాలబాలికలకు, యువతకు ఉద్దేశించింది. అయినా అందరూ దీన్ని ఆచరణకు యోగ్యంగా అనుదినం జీవనమార్గంగా, దీర్ఘకాల సామాజిక పునర్వ్యవస్థీకరణలో అంగీకరించగలరు.

*తెలుగు అనువాదం :*

**డా॥ కె. లక్ష్మీనారాయణ శర్మ,** *పరిశోధన అధికారి, తెలుగు ఎకాడమి, హైద్రాబాద్, ఇండియా, గారి సహకారంతో (Dr. K. Laxminarayana Sarma,* M.A. (Tel.Ling.Soc.), Ph.D. (Ling), LL.M., Research Officer, Telugu Akademi, Hyderabad, INDIA.)

**డా॥ టి. అశోక్ చక్రవర్తి,** *(Dr. T. Ashok Chakravarthy,* Litt. D, Vice-Chairman, www.peacefromharmony.org)